వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 13 సెప్టెంబర్ 2022

## ఇంజనీరింగ్ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకొన్న చిన్నరెడ్డయ్య

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త

ఇంజనీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్ప డిన విషాద సంఘటన రాజంపేటలో జరిగింది. పెనగలూరు మండలం పొంద లూరు గ్రామానికి చెందిన మారంరెడ్డి చిన్నరెడ్డయ్య స్థానిక అన్నమాచార్య ఇంజ నీరింగ్ కళాశాలలో బీటెక్ ట్రిపుల్ ఇఇఇ బ్రాంచ్‌లో 3వ సంవత్సరం చదువుతు న్నాడు. బోయనపల్లెలో ఓ రూము తీసుకొని ఉంటున్నాడు. ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. సోమవారం ఈ విషయం బయట ప డింది. స్నేహితులు కనుగొని పోలీసులకు సమాచారం అందజేశారు. మన్నూరు ఎస్ఐ బత్సవత్సలం విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. రెడ్డయ్య తండ్రి మరణించగా తల్లి జీవనోపాధి కోసం కువైట్‌లో ఉం ది. ఈ విషయం తెలుసుకొన్న రెడ్డయ్య కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై ఆసుపత్రికి చేరుకొన్నారు. సహచర విద్యార్థి ఆత్మహత్య చేసుకొన్న విషయం తెలిసిన వెంటనే సహచర విద్యార్థులు రాజంపేట ప్రభుత్వాసుపత్రికి పెద్దఎత్తున చేరుకొన్నారు. విద్యార్థి మృతిపై 2 కథనాలు వినిపిస్తున్నాయి. కొన్ని సబ్జెక్టులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. చదవలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు కొందరు అంటుండగా ప్రేమ విఫలమై ఆత్మహత్య చేసుకొన్నట్లు మరో కథనం వినిపిస్తోంది. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వైఎస్సార్ జలకళ రైతుల వ్యవసాయ బోర్లను తనిఖీ చేసిన సిఆర్డీ డిప్యూటి కమిషనర్ శ్రీధర్ రెడ్డి



రామాపురం, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:

మండలంలోని సుద్దమల్ల పంచాయతీలో సోమవారం వైఎస్సా ్సర్ జలకల ద్వారా సన్న, చిన్నకారు రైతుల వ్యవ సాయ పొలాల్లో వేసిన బోర్లను సిఆర్డీ డిప్యూటి కమిషనర్ శ్రీధర్‌రెడ్డి తనిఖీ చేశారు. అందులో భాగంగా సుద్దమళ్ల పంచాయతీలో వేసిన బోర్లను ఎన్ని అడుగు చేశారు అనే వాటిపై రికార్డులను పరిశీలించారు. ఆయా రైతుల బోర్ల వద్దకు విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ ఫార్మర్ నుంచి లైన్ లాగారా లేదా అనే అంశాలపై ఆయా రైతులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 50 జలకల బోర్లు మంజూరు కాగా అందులో 20 బోర్లు మాత్రమే రైతుల పొలాల్లో వేసినట్లు చెప్పారు. బోర్లకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు వెంటనే ఎస్టిమేట్ చేస్తే పది రోజుల్లో మోటర్లు అందిస్తామన్నారు. పండ్ల తోటల అభివృద్ధికు ఆరుతడి పంటలు ఉన్న పంటలు మాత్రం ఉపయోగించుకోవచన్నారు. వైఎస్సార్ జలకల బోల్ద్వారా రైతులు లబ్ది పొందాలని ఉద్దేశ్యం అన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి రెడ్డి రెడ్డెయ్య నాయుడు, ఎస్ఆర్‌పి భాస్కర్, డిఆర్‌పి యేసయ్య, సిటిఏ ఆంజనేయులు, నాగభూషణం, టిఏ నాగేశ్వర్ రెడ్డి, నాగసుబ్బరాయుడు, శంకరయ్య, ఆంనేయులురెడ్డిలు పాల్గొన్నారు.

# జిల్లాలో త్వరితగతిన ఇళ్ళ నిర్మాణం చేయండి

### గృహనిర్మాణ లక్ష్యాన్ని నిర్ధిష్ట ప్రణాళికతో పూర్తి చేయండి - ప్రాధాన్యత భవన నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి

### అధికారులకు కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశాలు




కడప, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

అర్హులైన ప్రతి పేదవాడికి జగనన్న ఇళ్లు అందాలని అందుకు అధికారులు నిర్దేశిత లక్ష్య సాధన దిశగా అడుగులేస్తూ గృహ నిర్మా ణం పనుల్లో పురోగతి సాధించాలని జిల్లాలో యుద్ధ ప్రతికపదిన ఇళు ్ల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ నుండి డిఆర్వో, హౌ సింగ్ పి.డి, ఆర్డీవోలతో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి, ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి, సర్వీసు రిక్వెస్టులు-పరిష్కారాలు తదితర అంశాలతో కూడిన ఎజెం డాలపై మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి అధికారులతో కలెక్టర్ వి.విజయరామరాజు.. నేరుగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ కొంతమంది అధికారులను క్రొత్త ప్రాంతాలకు డెప్యుడ్ చేయడం జరిగిందని వారందరు క్రొత్త ప్రాం తంలో ఖచ్చితంగా వుండి గృహ నిర్మాణ పనుల పారోగత చూపల న్నారు. ప్రధానంగా.. క్షేత్ర స్థాయి అధికారులతో ప్రతి రోజు సాయం త్రం 6 గంటలకు నిర్వహించే సమావేశంలో ఖచ్చితంగా జరిగిన పను లు ఎంత వరకు అయినవి, కాలేదు అంటే అందుకు గల కారణాలు, రేపు ఎంత లక్ష్యం ఉందని, ఎంతవరకు చేశారు, ప్రణాళికను చేసు కొన్నారా, పనులు వేగవంతంగా జరిగేందుకు సూచనలు ఇవ్వాలని, తదితర అంశాలపై అడిగి తెలుసు కోవాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివి, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి, మేస్త్రీలతో టై అప్, ఇసుక, ఐరన్, సిమెంట్ మొదలైన మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి నిర్మా ణ పలనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. జగ న్నన గృహనిర్మాణాలలో ఎలాంటి లోతుపాట్లకు తావివ్వక పూర్తి అవ గాహనతో లక్ష్యాలను ఆధికమించాలన్నారు. అధికారులు సమావేశానికి వచ్చేముందు సమగ్ర నివేదికాలతో అవగాహన కలిగి అడిగిన ప్రశ్న లకు ఖచ్చితమైన సమాధానం చెప్పాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవన్నారు. ప్రారం భంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకు రావాలని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి బిబి ఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇంపార్టెన్స్ ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు మైండ్‌లో పెట్టుకుని పనిచేయాలని పేర్కొన్నారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీ రింగ్ అసిస్టెంట్లతో ప్రతిరోజు సమీక్ష చేయాలన్నారు. జగనన్న కలనీ లలో డ్రైనేజీ వ్యవస్థ పై క్షేత్ర స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేకొని నివేదికను పంపాలన్నారు. జగనన్న గృహ నిర్మాణాలతో పాటు ప్రాధా నంగా సచివాలయ భవనాలు, రైతు భరోసా, హెల్త్ క్లీనిక్ కేంద్రాల నిర్మాణ పనులు పై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ అం శంపై ఒకొక్క అధికారి నుండి వివరాలను అడిగి తెలుకొని త్వరితగ తిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ గంగాధర్ గౌ డ్, కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు ధర్మ చంద్రా రెడ్డి, వెంకట రమణ, శ్రీనివాసులు, వెంకటేష్లు, హౌసింగ్ పి డి కృష్ణయ్యతో పాటు అనుబంధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహాశీల్దార్లు, ఎం పిడివోలు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

## స్పందన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### కలెక్టర్ గిరీషా పి.ఎస్.



రాయచోటి, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:

స్పందన అర్జీలను క్లియర్ చేసేటప్పుడు పరిష్కార నివే దికతో పాటు ఫోటో కూడా తప్పకుండా అప్లోడ్ చేసి క్లియర్ చేయాలని కలెక్టర్ గిరీష పి ఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్‌లో ప్రజా సమస్యల పరి ష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జేసి తమీమ్ అన్సారియా, డిఆర్‌ఓ సత్యనారాయణ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజా సమ స్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అధికా రులందరూ స్పందన కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను శ నివారం లోపల పరిష్కారం అయ్యేటట్లు చూడాలన్నారు. అర్జీ లను నాణ్యతతో పరిష్కరించాలని ప్రభుత్వం జీవో నెంబర్ 69 జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి అధికారి ఈ జీవో ను చదివి జీవోలో ఉన్న మార్గదర్శకాలను తప్పక పాటించాల న్నారు. జీవో నెంబర్ 69 లో ముఖ్యంగా స్పందన అర్జీలను ఫీల్డ్ విజిట్ చేసి క్లియర్ చేయాలని, స్పందన అర్జీని క్లియర్ చేసేటప్పుడు పరిష్కారం నివేదికతో పాటు తప్పకుండా అర్జీ దారునితో మాట్లాడే ఫోటో కూడా అప్లోడ్ చేసి అర్జీని క్లియర్ చేయాలని,అర్జీదారుని సమస్యను ఒకవేళ క్లియర్ చేయలేకపో తే ఎందుచేత క్లియర్ చేయలేకపోయాము, ఈ విషయాన్ని అర్జీదానికి అర్థంమయ్యే విధంగా ఎండార్స్మెంట్ లో క్లియర్ గా రాయాలని జీవోలో స్పష్టంగా సూచించడం జరిగిందన్నారు. కావున అన్ని శాఖల అధికారులు జీవో నెంబర్ 69 లోని మార్గ దర్శకాలను పాటించి స్పందన అర్జీలను క్లియర్ చేయాల న్నారు. అన్నమయ్య జిల్లాలోని తహాసీల్దార్లు ప్రతి సోమవారం ఉదయం 10-00 గంటలకు తప్పకుండా మండల కేంద్రాల లో స్పందన కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. అధికా రు లందరూ వారి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్క రించేం దుకు కృషి చేయాలన్నారు. స్పందన కార్యక్రమంలో ఎక్కు వగా భూ సమస్యలు, పంచాయతీ రాజ్ శాఖ, సివిల్ సప్లైస్, డిపిఓ, పబ్లిక్ హెల్త్, తదితర శాఖలకు సంబంధించిన సమ స్యలు వస్తుంటాయన్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించే టప్పుడు ఎండార్స్మెంట్ తో పాటు తప్పకుండా ఫోటో కూడా అప్లోడ్ చేసి క్లియర్ చేయాలన్నారు. ఫోటో అప్లోడ్ చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు

### ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా



కడప కార్పొరేషన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా పేర్కొన్నారు. 8వ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మీదేవి, డివిజన్ ఇన్‌ఛార్జి బాలకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని 8వ డివిజన్ సచివాలయం 1 నుంచి 3వ సచివాలయం పరిధిలోని శంకరాపురం అంధుల పాఠశాల నుంచి గడప గడపకు మన ప్రభు త్వం నిర్వహించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, స్థానిక కార్పొరేటర్ అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసలన్నింటినీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభి వృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారు లతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధిదారులతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంతకం చేసిన బుక్‌లెట్‌ను అందజేశారు. పలువురు తమ సమస్యలను అంజాద్‌బాషా దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే పరిష్కరించాలని సం బంధిత అధికారులకు బదలాయించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ప్రజల ను అడిగి తెలుసుకున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడు తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటు 8వ డివిజన్ కార్పొ రేటర్ లక్ష్మీదేవి, డివిజన్ ఇన్‌ఛార్జి బాలకృష్ణారెడ్డి, డైరెక్టర్లు టీపీ వెంకట సుబ్బ మ్మ, విజయకుమారి, మహిళా నాయకురాలు పత్తి రాజేశ్వరి, కృష్ణవేణి, రత్న కుమారి, నాయకులు బంగారు నాగయ్య, రామ్మోహన్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, మునిరెడ్డి, వేణుగోపాల్ నాయక్, పసుపులేటి మనోజ్, పలువురు న గర కార్పొరేటర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజా రవాణా వ్యవస్థలో మెరుగైన సేవలందించడమే

# రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### - కడప రీజన్ నుంచి 23 అద్దె బస్సులకు శ్రీకారం





కడప కార్పొరేషన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలతో పాటు వారిని సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలనే సదుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అద్దె (హైర్) బస్సుల సేవలను వినియోగి స్తోందని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ ఎ.మల్లికార్జునరెడ్డిలు తెలిపారు. సోమవారం కడప ఆర్టీసీ జోనల్ ప్రాంగణంలో వివిధ డిపోలకు చెందిన 23 నూతన హైర్ బస్సుల ప్రారంభోత్సవానికి ఉప ముఖ్య మంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ ఎ.మలి ్లకార్జునరెడ్డి, సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర ఛైర్మన్ పులి సునీల్‌కుమా ర్, కడప నగర డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డిలు హాజర య్యారు. హైర్ బస్సుల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాలగిరి భాస్కర్, వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బస్ ఓనర్ గుండ్లపల్లి గరుడాద్రిల ఆధ్వర్యంలో ముఖ్య అతిథు లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 990 అద్దె బస్సులకు ప్రభుత్వం టెండర్లు పిలిచిందని, అందులో కడప రీజియన్‌కు 66 బస్సులు కేటాయించగా ఇప్పటి వరకు 56 బస్సులతో సేవ లందించడం జరుగుతోందన్నారు. ఇందులో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సూపర్‌లగ్జరీ, డీలక్స్ బస్సులున్నాయన్నారు. అన్నమయ్య జిల్లాకు కూడా 54 బస్సులను కేటాయించడం జరిగిందన్నారు. కడప డిపో నుంచి 12-17 ఎలక్ట్రికల్ బస్సు సర్వీసులను ప్రారంభిస్తామని వెల్లడించారు. కడప రీజియన్ డిపోను రూ.12కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని అందుకు సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయన్నా రు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ డిల్లీశ్వరరావు, జోనల్ ఈడీ గోపీనాథ్‌రెడ్డి, జిల్లా ప్రజా రవాణాధికారి గోపాల్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ కన్యాకుమారి, వైఎస్ఆర్ ఆర్టీసీ ఎం ప్లాయిస్ యూనియన్ నాయకులు బాబా ఫకృద్దీన్, సీఐ శ్రీల త, హైర్ బస్సుల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాలగిరి భాస్కర్, సెక్రటరీ ఆర్.గోవిందరెడ్డి, ట్రెజరర్ టి.నారాయణ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బస్ ఓనర్ గుండ్లపల్లి గరుడాద్రి, ఆర్టీసీ హైర్ బస్ ఓనర్స్ ఎం.శివ కుమార్, ఓ.శివశంకర్, ఆర్టీసీ వైఎస్ఆర్‌సీపీ ట్రేడ్ యూని యన్ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు



రాయచోటి, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమ వారం జరిగే స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ప్రజలను కోరారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా వారి సమస్యలు లర్జీ రూపంలో ఇస్తే సంబంధిత పోలీసు స్టేషన్ అధికారుల ద్వారా విచారణ జరిపి చట్టపరిధి లో నిర్దిష్ట గడువులోపు బాధితుల సమస్యలను పరిష్కరిస్తా మని ఆయన తెలిపారు. నిర్దిష్ట గడువులోపు స్పందన ఫిర్యా దులపై చర్యలు తీసుకొని ఎడల సంబంధిత పోలీసు అధికా రులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. స్పందన కార్యక్ర మానికి వచ్చిన ప్రజలు యొక్క సమస్యలు వినతులు స్వీక రించి ఫిర్యాదుదారుల సమక్షంలో సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి సత్వరమే చట్ట పరిధిలో వారికి పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి 50 మంది పలు రకాల అర్జీలు అందజేశారు. ముఖ్యంగా రాస్తా వివాదాలు, కుటుంబ కలహాలు అత్తారింటి వేధింపులు, ఉద్యోగ మోసాలు, సైబర్ మోసాలు, భూ వివాదాలు తదితర అర్జీలను ఎస్పీ ఎదుట ప్రజలు విన్నవించుకున్నారు.

## ప్రాణాలతో చెలగాటం...అధికారుల నిర్లక్ష్యం

### సంపతికోట వాగులో ప్రమాదాలు మామూలే - ప్రమాదం జరిగినపుడే అధికారుల హడావుడి


వాగులో పడిపోయిన టమోటా ఈచర్ (ఫైల్‌ఫోటో)

పెద్దతిప్పసముద్రం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం పిటిఎం మండలంలోని సంపతి కోట గ్రామ సమీపాన నీటి వాగువంతెన తెగి 20రోజులు కావొస్తోంది. పలు గ్రామాలకు అసౌకర్యంగా ఏర్పడడమేకాకుండా రహదారిలో ఈ వంతెన ఉండడంతో వాహనాలు అరచూ అదే దారిలో వెలుతూ ప్రమాదానికి గురవుతున్నాయి. రోడ్డుపై నీరు ప్రవహించి ఒకేచోట పాచితో పేరుకుపోయింది. ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు, టమాటా ఈచర్‌లు ఈ రహదారిన వెళ్లాయంటే జారి కిందపడిపోవాల్సిందే. నీటివాగులో పడిపోవడం వాహనాల్లోని సరుకులు, ప్రయాణీకులు కిందపడి వాగులో కొట్టుకుపోవడం జరుగుతోంది. ఇటీవలే భారీ వర్షాలకు ఈ వాగు జోరుగా ప్రవహించి ఓ కారు ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి మౌనిక అనే యువతి మృతి చెందిన సంఘటన తెలిసిందే. అప్పటి నుంచి ప్రతిరోజూ ఏదో ఒక వాహనం పడడం అరుపులు, కేకలు పెట్టడం సమీప ప్రజలు రావడం వారిని కాపాడడం జరుగుతూనే ఉంది. ఒక ఆటో నీటి ప్రవాహానికి కొట్టుకుపోతుంటే తాళ్ళ సాయంతో ఆటోను, అందులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులను కాపాడారు. మరో రెండు రోజుల క్రితం టమోటా ఈచర్ ఒకటి పడిపోయి రాళ్లసందులో ఇరుకుపోయి టైర్లు తనుకా తనుకాలుఅయ్యాయి. ఇంజన్ దెబ్బతింది. అద్దాలు పగిలిపోయాయి. ఈచర్‌లోని టమోటాలు సుమారు రూ.15లక్షల కాయలు నీటిపాలు అయ్యాయి. ఇందులో ప్రయాణిస్తున్న నలుగురు స్వల్పగాయాలతోబయటపడ్డారు. దీంతో చుట్టుపక్కల ప్రజల ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. ఇకనైనా రహదారివాగుపై బ్రిడ్జిను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు.

# వసూళ్ళ రాజా..!

### చెన్నంపల్లె, గుంతపల్లెల్లో వసూళ్ళు చేస్తున్న విఆర్వో
### నిర్మాణం చేపట్టాలంటే డబ్బులు ముట్టజెప్పాలి
### లేకుంటే అధికారులు పిలుస్తున్నారని ఒత్తిడి
### నిర్మాణాలకు అధికారులు బ్రేక్ వేసినా ... ఆ విఆర్వోకు మామూళ్ళిస్తే అనుమతి

బద్వేలు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని బద్వేలు, గోపవరం మండలాల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. అధికారుల అనుమతి లేనిదే నిర్మాణాలు చేపడితే వారిపై చర్యలు తీసుకుంటామని ఈ మధ్య చెప్పిన విషయం విధితమే. అయితే బద్వేలు మున్సిపాలిటీలోని చెన్నంపల్లె, గుంతపల్లె పం చాయతీల పరిధిలో ఉండే స్థలాల్లో నిర్మాణాలు జరగాలంటే ఆ విఆ ర్వోకు మామూళ్ళు ఇస్తే ఎలాంటి నిర్మాణమైనా చేపట్టేందుకు అను మతి ఇస్తారు. దాదాపు 2, 3 సంవత్సరాల నుండి ఈ వసూళ్ళు చేస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవడంతో ఈ పంచాయతీలలో వి ఆర్వోకు వసూళ్ళ రాజా అనే పేరు కూడా కొంత మంది పెట్టారు. భూ ఆక్రమణల తరువాత ఎక్కడే గానీ నిర్మాణాలు చేపట్టరాదని హుకూం జారీ అయ్యాక అక్కడక్కడా జరుగుతున్న నిర్మాణాలకు ఆ విఆర్వో డబ్బులు తీసుకొని అనుమతి ఇస్తున్నట్లు సమాచారం. చెన్నంపల్లె సర్వే నెంబర్ 1779 లో నోబుల్ స్కూల్ పరిసర ప్రాం తాల్లో ఆ విఆర్వోకు సంబంధం లేకపోయినప్పటికీ పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. చిన్న చిన్న బేస్‌మట్టాలు నిర్మాణాలకు మరియు కట్టడాలకు ఒక్కొక్కరి నుండి రూ.2 వేల నుండి రూ.10 వేల వరకు వసూలు చేసిన సంఘటనలు లేకపో లేదు. అంతే కాకుండా ఎవరైనా డబ్బులు ఇవ్వకుండా అడ్డం తిరిగితే మాత్రం అధికారులు పిలుస్తున్నారు, రావాలంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీంతో ఆ బాధితులు అధికారులతో ఎందుకు తలనొప్పి అని భావించి అతనికి ఎంతో కొంత ముట్టచెబితే బేస్ మట్టం నిర్మించుకునేందుకు అనుమతి ఇస్తారు. దీనికి తోడు ఏదైనా నకిలీ పట్టాలు అని తేలితే మాత్రం నిర్మాణం వేగంగా చేపట్టేందుకు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసిన సంఘటనలు లేకపో లేదు. ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకో వడం లేదో అర్థం కావడం లేదు. ఆ అధికారి గురించి అందరికీ తెలి సినా చూసీ చూడనట్లు అధికారులు వ్యవహరించడం వెనుక ఆంత ర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతి బేస్‌మట్టానికి, కట్టడా లకు వసూలు చేయడమే గాక తాను పనిచేసే పరిధి దాటి కూడా బయటికి వెళ్ళి వసూళ్ళు చేసిన సంఘటనలు లేకపోలేదు. ఇప్పటికీ గుంతపల్లె పరిధిలో విధులు నిర్వహిస్తున్నా చెన ్నంపల్లె పరిసరాల్లో నిర్మాణాలు జరుపుకోవాలంటే డబ్బులు ముట్ట చెప్పాల్సిందే. లేకుం టే అధికారులకు చెబుతానని బెదిరించడమేగాక డబ్బులు ఇవ్వకపోతే ఉన్నతాధికారులకు తెలియజేసి వారిపై చర్యలు తీసుకునేలా చేస్తా రు. ఇదేమిటని ఎవరైనా ప్రశ్నిస్తే ఆ నిర్మాణానికి అడ్డంకులు తప్ప వు. దీంతో చాలా మంది డబ్బులు ముట్టచెప్పిన సంఘటనలు అనేక మన్నారు. ఈ మధ్య కాలంలో సిద్దవటం రోడ్‌లోని సీఎం హెలీ ప్యా డ్ దిగిన వెనుక భాగంలో నిర్మాణాలకు అధికారులు అడ్డంకి చెప్పిన నేపథ్యంలో ఆ విఆర్వో డబ్బులు తీసుకొని అనుమతి ఇచ్చినట్లు సమాచారం. దీని ఆధారంగా ఎన్నో నిర్మాణాలకు వసూళ్ళు చేయ డంతో ఆయనకు వసూళ్ళ రాజా అనే పేరు రెండు పంచాయతీలలో ప్రజలు పెట్టినట్లు తెలుస్తుంది. ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## హామీలన్నీ నెరవేరుస్తున్న ఘనత సీఎం జగనన్నదే

### సీఎం చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం



బద్వేలు అర్బన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :

బడుగు, బలహీన వర్గాలకు, ముస్లీం మైనారిటీలకు అండగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకం ప్రారంభించిన సందర్భంగా సోమవారం నెల్లూరు రోడ్ బైపాస్ నందు ఉన్న వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం సీఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాన్ని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షేమాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో 90 శాతం పైగా అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు.గత ప్రభుత్వం వాగ్దానం చేసిన దాని కంటే నగదు మొత్తం ఎక్కువగా ఉందని, కానీ మొత్తం ఇవ్వడంలో విఫలమైందన్నారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంధంగా భావించే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కళ్యాణమస్తు క్రింద ఎస్సీలకు లక్ష, ఎస్సీలతో కులాంతర వివాహాలకు రూ.1.2 లక్షలు మంజూరు చేశారని, ఎస్టీలకు అదే నిష్పత్తిలో, బీసిలకు రూ.50 వేలు, రూ.75 వేలు ఉంటుందని, మైనారిటీలకు ఒక లక్ష రూపాయలు మరియు విభిన్న ప్రతిభావంతులకు రూ.1.5 లక్షలు కాగా, భవన నిర్మాణ కార్మికులకు రూ.40 వేలు ఇస్తున్నారన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి, ఏపీ టూరిజం కార్పోరేషన్ డైరెక్టర్ అల్లా బకాష్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు యర్రగొల్ల గోపాలస్వామి, రాచపూడి సాయి కృష్ణ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలలో అనతి కాలంలోనే పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పశ్చిమ కన్వీనర్ యద్దారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు సింగసాని శివయ్య, రాగిమాను ప్రతాప్ కుమార్, బంగారు శీనయ్య, పుత్తా శ్రీరాములు, గానుగపెంట రమేష్ బాబు, పూనిపర్తి అనిల్ కుమార్ రాజు, బిజ్జం రమణ, వెంకటేశ్వర రెడ్డి, సరిటాల మౌలాలి, కనిశెట్టి రమేష్, కౌన్సిలర్ వెంకట కృష్ణ, సిద్దయ్య, సిద్దిక్, ఫ్రూట్స్ షఫి, నిమ్మకాయల గురివిరెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోన్ యాప్ ఉచ్చులో పడవద్దు

### - మీతో పాటు స్నేహితులు, బంధువులను చిక్కులో పడేయకండి

### - జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



కడప క్రైం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

ప్రజల బలహీనతలను ఆసరాగా తీసుకొని ఆన్‌లైన్, ఇన్‌స్టంట్ లోన్ పేరిట రుణాలిస్తామంటూ మాయ మాటలు చెప్పి మోసగాళ్ల బారిన పడవద్దని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాల యంలో లోన్ యాప్‌ల పట్ల అప్రమత్తం చేస్తూ జిల్లా పోలీ సు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ డాక్యుమెంట్ లెస్ వెరిఫికేషన్, ఇన్‌స్టెంట్ లోన్, 10 నిమిషాల్లో లోన్ మంజూరు చేస్తామంటూ ఆఫర్ల పేరిట వచ్చే మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. క్లిక్ చేసి ఇబ్బందుల్లో పడవద్దని తెలిపారు. ఆఫర్లు నమ్మి లోన్ తీసు కుంటే కాంటాక్ట్స్, గ్యాలరీ, తదితర వ్యక్తిగత సమాచారాన్ని యాప్ నిర్వాహకులకు యాక్సెస్ ఇవ్వాల్సి ఉంటుందని ఆపై వేధింపులకు గురి చేస్తారని హెచ్చరించారు.

**లోన్ యాప్స్ ద్వారా మోసం చేస్తారిలా..**

మీకు అవసరమైన మొత్తాన్ని చెల్లించేందుకు ఉన్న సమ య కాలాన్ని చూపిస్తూ ఒక నోటిఫికేషన్ వస్తుంది. మీరు వా టిలో ఏదో ఒకటి ఎంపిక చేసుకున్న తరువాత మీ మొబైల్ నెంబరుకు ఒక ఓటీపీ వస్తుంది. మీరు ఆ ఓటీపీని ఎంటర్ చేసిన తరువాత మీకు మీ కాతా నందు డబ్బు జమ అవడం కోసం ఈ క్రింది లింకుపై క్లిక్ చేయమని ఉంటుంది. మీరు ఆ లింకును క్లిక్ చేయగానే మీ మొబైల్ నందలి సమాచారం ఆలోన్ ఇచ్చే వారి సర్వర్ నందు స్టోర్ అవుతుంది. ఆ తరు వాత వీ యొక్క ఖాతా వివరాలు నమోదు చేసుకుంటారు. మీకు ఎంచుకున్న మొత్తానికంటే మీ ఖాతా నందు జమయ్యే మొత్తం చాలా తక్కువగా ఉంటుంది. గడువు కన్నా ముందు గానే ఫోన్ చేస్తూ డబ్బులు చెల్లించాలంటూ అసభ్య పద జాలంతో తిడుతూ ఆన్‌లైన్ లోన్ ఇచ్చిన వారి నుంచి కాల్స్ వస్తాయి. గడువును పెంచుకున్నట్లయితే వడ్డీ రేట్లు పెరు గుతూ ఉంటాయి. వడ్డీతో కలిపి చెల్లించకుంటే మీ పొటోలు మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడతారని తెలిపారు. అలాంటి సదర్భంలో భయపడకుండా దగ్గరలో ఉన్న పోలీ సులను సంప్రదించాలన్నారు. కావున ఇటువంటి ఆన్‌లైన్ లోన్ యాప్స్ పట్ల అప్రమత్తండా ఉండాలని సూచించారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

మీరు లోన్ తీసుకునే యాప్‌కు ఆర్‌బీఐ గుర్తింపు ఉందో లేదో చూసుకోవాలి. మీరు ఇటువంటి ఆన్‌లైన్ యాప్స్‌ను నమ్మకండి. రుణం తీసుకోవడం చేయకండి, మీకు రుణం అవసరమనుకుంటే బ్యాంక్ నందు లేదా మీకు తెలిసిన వ్య క్తుల నుంచి రుణం తీసుకోవడం మంచిది. ఎవరైనా ఈ విధంగా మోసపోతే సైబర్‌క్రైంగో.ఇన్ లేదా సైబర్ క్రైం హె ల్ప్‌లైన్ నంబరు 1930కు లేదా సైబర్ క్రైం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, సైబర్ క్రైం సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌నాయుడు, ఎస్బి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీతోఫా పేద కుటుంబాలకు వరం

## ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 12

ప్రభాతవార్త :



రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల కుటుంబాలకు గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఆడబిడ్డల వివాహానికి వైఎస్ఆర్ కళ్యాణమస్తు షాదీ తోఫా పథకం ద్వారా గత ప్రభుత్వా కంటే మెరుగైన సాయం అందించేందుకు అక్టోబర్ 1 నుండి పథకం అమలు చేయడంపై ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలయినా నెరవేర్చే విధంగా ఉన్నప్పుడే హామీలు ఇవ్వాలని తెలిపారు. గత చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వికలాంగులకు కులాంతర వివాహాలకు పెళ్ళికానుక పేరుతో ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి చంద్రబాబు మోసం చేసిన వైనాన్ని ఆయన గుర్తు చేశారు కానీ వైసిపి ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట ఇస్తే నిలబెట్టుకునే విధానం అమలవుతున్న సంక్షేమ పథకాలే నిదర్శనం అన్నారు. అక్టో బర్ 1న అమలు చేస్తున్న వైయస్సార్ కళ్యాణమస్తు షాది తోఫా పథకం ద్వారా గత ప్రభుత్వానికి భిన్నంగా ఎక్కువ సాయం అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం ద్వారా గత చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు 40 వేలు ప్రకటిస్తే జగన్ ప్రభుత్వం ఒక లక్ష ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఎస్సీ ఎస్టీలలో కులాంతర వివాహాలకు టిడిపి 75 వేలు ప్రకటించగా జగన్ 1లక్షా25 వేలు అందిస్తున్నారన్నారు. మైనారిటీలకు టిడిపి 50 వేలు ప్రకటిస్తే జగన్ ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు అందిస్తోం దన్నారు. బీసీలకు టిడిపి 35వేలు ప్రకటిస్తే వైసిపి ప్రభుత్వం 50 వేలకు పెం చిందన్నారు. బీసీలలో కులాంతర వివాహాలకు టిడిపి 50 వేలు ప్రకటిస్తే జగన్ 75 వేలు అందిస్తుంధన్నారు వికలాంగ యువతులకు 1లక్షా, 50వేలు, అదనంగా భవన కార్మికుల కుటుంబాల యువతులకు 40 వేల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారన్నా రు. ఆడబిడ్డకు 18 పురుషుడికి 21 సంవత్సరాలు నిండి ఉంటేనే పథకానికి అర్హులవుతారున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు, మునిసిపల్ కౌన్సిలర్లు ఇర్ఫాన్ బాషా, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కమాల్ బాషా, అనిల్ కుమార్, జిలాన్, వైసిపి నాయకులు పాలగిరి ఖాజా అక్రమ్ మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు న్యాయం చేయాలని వినతి

జమ్మలమడుగు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



గత వారం క్రితం జమ్మలమడుగు, ముద్దనూరు అప్రోచ్ రోడ్డు వరద ప్రవా హానికి కొట్టుకొని పోవడం వలన రాక పోకలు నిలిచిపోయాయి. వీటి వలన ముద్దనూరు నుంచి అలాగే 16 గ్రామాల నుంచి అనేక మంది విద్యార్థులు పట్టణం లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుకుంటున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎ.వినయ్‌కుమార్ తెలియజేస్తూ ఆర్డీవో శ్రీనివాసులుకు విద్యార్థులకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ సెమిస్టర్ పరీక్షలను వైవీయూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందది. ఈ సందర్భంగా ముద్దనూరు నుంచి వరదకు ముంపైన 16 గ్రామాల విద్యార్థులు దాదాపు 50, 60 మంది ఆయా కళాశాలలో డిగ్రీలు చదువుతున్నారు. పరీక్షలు రాయాలంటే పరీక్ష కేంద్రానికి రావడానికి వీలుగా మార్గంను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్, నాయకులు మదు, గురుప్రసాద్, సురేంద్రలు పాల్గొన్నారు.

# డిపో సెక్రటరీ అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలి

జమ్మలమడుగు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



ఏపీఎస్ఆర్టీసీ కడప జోనల్ కమిటీ పిలుపు మేరకు మైదుకూరు డిపో సెక్రటరీ వి.ఎస్.రాయుడు అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలని డిపో సెక్రటరీ జీఎం సిఓ రెడ్డి అధ్యక్షతన జమ్మలమడుగు డిపో ఆవరణలో గేట్‌మీటింగ్ ఏర్పాటు చేవారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రీజనల్ సెక్రటరీ పి.సుధాకర్ మాట్లాడుతూ అన్ని డిపోలలో నూతన ఫిక్స్‌డ్ చార్టులు వేయాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపోంలో ఈనెల 14, 15 తేదీల్లో కడప రీజనల్ మేనేజర్ కార్యాలయం ఎదురుగా అన్ని డిపోల ఉద్యోగుల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్యారేజ్ సెక్రటరీ ఎస్.ఎం.వల్లీ, సీసీఎస్ కాంతయ్య, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# మార్కెట్‌యార్డ్ కమిటీ చైర్మన్‌గా పుల్లారెడ్డి ప్రమాణస్వీకారం

కమలాపురం, సెప్టెంబరు 12,

ప్రభాతవార్త:



కమలాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ యార్డుకు నూతనంగా నియామకం అయిన పాలకమండలితో మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక 3రోడ్ల కూడలి వద్ద ఉన్న మార్కెట్ యార్డు ఆవరణలో అట్టహాసంగా వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఇందులో భాగంగా మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్‌గా దివంగత మాజీ శాసనసభ్యులు నాగిరెడ్డి పుల్లారెడ్డి మనవడు ఎన్.సి.పుల్లారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అదే విధంగా వైస్ ఛైర్మన్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి ఉంచి వ్యవసాయ మార్కెట్ యార్డులను అభివృద్ధి చేసిందన్నారు. ఇప్పటికే రూ.5525 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి లేకుండా ఉండేదన్నారు. ఇప్పటికే మార్కెట్ యార్డు ఆవరణలో కాంప్లెక్స్ నిర్మాణాలు రైతులకు అవసరమైన గిడ్డంగులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంచెలంచెలుగా మరింత అభివృద్ధి చెందాలన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ పుల్లారెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పదవిని అప్పజెప్పిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తదితర నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు నరేన్ రామాంజుల రెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన పాలక మండలిని ఎమ్మెల్యే సన్మానించారు.

# అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని ధర్నా



మైదుకూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : కడప జోనల్ కమిటి మేరకు జ్యోన్ వ్యాప్తంగా (కడప కర్నూల్, అనంతపురం) గౌరవ ఎక్స్‌క్యూటివ్ డైరెక్టర్‌కు ఇచ్చిన మెమొరాండమ్ నందు సమస్యలు పరిష్కరించనందుకు, మైదుకూరు డిపో కార్యదర్శి వి.ఎస్.రాయుడు అక్రమ సస్పెన్షన్ చేసినందుకు నిరసనగా సోమవారం, మంగళవారం ఎర్రబ్యాడ్జిలు ధరించి 11 గంటలకు గేట్ మీటింగ్ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి. శీనయ్య, గ్యారేజి కార్యదర్శి వై.ఎస్. రాయుడులు మాట్లాడుతూ మైదుకూరు డిపో నందు సూపరింటెండెంట్‌పై అనేక మార్లు పిర్యాదులు చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇదే విషయంపై డిపో మేనేజర్‌కు పిర్యాదు చేసినా డిపో మేనేజర్ పరిష్కరించకపోగా సరికొత్త సమస్యలు సృష్టిస్తున్నారన్నారు. ఎస్‌టియు, సూపరింటెంట్‌పై వెంటను ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.పి.రెడ్డి, ఎం.వి.రావు, ఎస్.ఎ. రహిం, కె.ఎం. అహ్మద్, పియుఎం రావు, డిపో వైస్ ప్రెసిడెంట్ పి. శీనయ్య, గ్యారేజి కార్యదర్శి వై.ఎస్. రాయుడు, కార్మికులు, ఉద్యోగస్తులు గేట్‌మీటింగ్ ధర్నా విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే జగన్ ప్రభుత్వం లక్ష్యం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 12

ప్రభాతవార్త :



రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే మన ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం సోములవారిపల్లె పంచాయతీ పరిధిలోని ఈశ్వర్ రెడ్డి నగర్ పెన్నా నగర్ ల లో సర్పంచ్ మోపురి ప్రశాంతి మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను ఆయన తెలుసుకుంటూ ముందుకు సాగారు. సాంకేతిక కారణాలవల్ల అర్హులుగా ఉండి పథకాలు లబ్ది పొందని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు విద్యుత్తు రోడ్లు మురుగునీటి కాలువలు లాంటి మౌలిక వసతుల కల్పనపై ఇలాంటి అశ్రద్ధ చూపవద్దని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య ఎంపిటీసీలు నరసింహులు గోటూరు వెంకటేష్ బొందిలి వైసీపీ నాయకులు బండారు సూర్యనారాయణ ఎద్దుల రాయపరెడ్డి నంగునూరు పల్లె యాలం శంకర్ యాదవ్ ఎద్దుల రాయపరెడ్డి కంభం పాములేటి మరియు సచివాలయ సిబ్బంది వైసిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొడాలి నానిపై రాయచోటి పోలీసుస్టేషన్‌లో టిడిపి ఫిర్యాదు

రాయచోటి, సెప్టెంబర్ 12

ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీ మంత్రి కొడాలి నానిపై సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి రాయచోటి పోలీసుస్టేషన్ అర్బన్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. కొడాలి నానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కొడాలి నాని ఇటీవల మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేష్ ను ఉద్దేశించి అసభ్యకరంగా మాట్లాడడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖాదర్ వల్లి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి హుస్సేన్, రాజంపేట పార్లమెంటరీ ప్రచార కార్యదర్శి మహబూబ్ అలీ ఖాన్, రాజంపేట తెలుగు యువత పార్లమెంటరీ కార్యదర్శి మైనుద్దీన్, తెలుగు దేశం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఫిజియో థెరపీ సేవలపై ప్రత్యేక సమావేశం

జమ్మలమడుగు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



ప్రపంచ ఫిజియో థెరపీ దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రంలో ఫిజియో థెరపీ సేవలపై ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం చేశారు. ఫిజియో థెరపిస్ట్ సుదర్శన్ తల్లిదండ్రులకు పిజియోథెరపీపై అవగాహన కల్పించారు. ఫిజియో సమస్యలపై శిక్షణ ఇచ్చారు. ఫిజియో తెరపీ క్యాంప్‌లను రెగ్యులర్‌గా మీ పిల్లలను తీసుకొచి వచ్చి వారిలో మార్పు తీసుకు వచ్చే విదంగా కృషి చేసి వారి జీవితంలో వెలుగు నింపాలన్నారు. భవిత సేవలు మండల పరిధిలోని తల్లిదండ్రులు వారి పిల్లలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చంద్రమోహన్, అర్బన్, హెడ్ మాస్టర్ అనురాధ, ఉపాధ్యాయులు లక్షుమయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు ఆహ్వానం..

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

కడప జిల్లాలో తెలుపబడిన విధంగా ఐసీడీఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త(22), సహాయకురాలు (128), మరియు మినీ అంగన్‌వాడీ కార్యకర్త (3) పోస్టులు భర్తీ కోసం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అభ్యర్థులు 21 సం॥ దాటి 35 సం॥లోపు ఉండాలి. దరఖాస్తు చేసుకోవాలనే వారు స్థానిక వివాహిత మహిళలై ఉండాలి. అంగన్‌వాడీ కార్యకర్తలకు 10వ తరగతి పాసై ఉండాలి, మినీ అంగన్‌వాడీ, కార్యకర్త పోస్టులకు 7వ తరగతి ఉండాలని అభ్యర్థులు అటెస్ట్ కాపీలతో ఈనెల 14వ తేదీ ఇంటర్వ్యూలకు ఐసీడీఎస్ కార్యాలయంలో హాజరు కావాలని సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి వారు తెలిపారు.

# ఐఐటీ జేఈఈ-22లో మెరిసిన భాష్యం విద్యార్థి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 12,

ప్రభాతవార్త:



ఐఐటీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కడప నగరం ఐఐటీ సర్కిల్ సమీపంలో ఉన్న భాష్యం విద్యా సంస్థ విద్యార్థి యశ్వంత్‌కుమార్‌రెడ్డి జేఈఈ అడ్వాన్స్‌లో 13వ ర్యాంకు సాధించాడు. 6వ తరగతి వరకు కడప భాష్యలో చదివి ఎస్‌పటీలో అత్యున్నత ర్యాంకుతో గుంటూరు భాష్యంకు ఎంపికై తన ప్రతిభ ను చాటారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌ఛార్జి రామకృష్ణ, ప్రిన్సిపల్ శ్రీనివా సులు, విద్యార్థుల సమక్షంలో యశ్వంత్‌కు బహుమానంతో సత్కరించారు. తనలాగే ప్రతి విద్యార్థి ముందంజలో ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషి తోడ్పడుతుందన్నారు. యశ్వంత్ తన మాటల్లో అనుభవాలను పంచుకున్నారని తన తండ్రి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఐదు లీటర్ల సారా స్వాధీనం

ములకల చెరువు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసు కొని ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ సీఐ మల్లిక తెలిపారు. ఎస్ఈబీ సీఐ కథనం మేరకు తంబళ్లపల్లె మండలం బలకవారి పల్లెలో నాటుసారా అమ్ము తున్నట్లు సమాచారం రావడం తో సీఐ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బలకవారిపల్లెకు చెందిన మల్లయ్య నుంచి ఐదు లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకొని నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

## - స్పందనలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



కడప క్రైం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లా ఎస్పీ అన్బురాజన్ స్పందన కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్సు ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

# హోంగార్డుల ఐకమత్యం భేష్: ఎస్పి

కడప క్రైం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



ఇటీవల పదవీ విరమణ పొందిన హోంగార్డు ఎస్.ఖాజామొహిద్దీన్ (హెచ్‌జీ 104) కు తోటి హోంగార్డులు అండగా నిలిచారు. జిల్లాలోని హోంగార్డులు అందరూ ఒక రోజు వేతనం రూ.4,18,277 సాయం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం చెక్కును జిల్లా ఎస్పీ అన్బురాజన్ చేతుల మీదుగా అందజేశారు. సాటి హోంగార్డుకు సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన హోంగార్డులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సోమశేఖర్ నాయక్ పాల్గొన్నారు.

# కనీస వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటుచేయాలి

బద్వేలు, సెప్టెంబరు 12

ప్రభాతవార్త :



కరపత్రాలు విడుదల చేస్తున్న సీఐటియు నాయకులు.

రాష్ట్రంలో కనీస వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని సీఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర బాబు అన్నారు. స్థానిక సీఐటియు పట్టణ కార్యయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర బాబు మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పులకు అనుగుణంగా పెరుగుతున్న నేటి ధరల, ఖర్చుల ఆధారంగా వర్కర్లకు కనీస వేతనం 26000 రూపాయలు అమలు చేయాలని, కార్మికులకు గత 15 సంవత్సరాలుగా వేతన సవరణ చేయనందున కార్మికులు అర్ధాకలితో బ్రతుకుతున్నారని, కార్మికుల శ్రమ దోపిడీ నివారించి గౌరవప్రదమైన వేతనాలు ఇచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 20వ తేదీన కడప కలెక్టరేట్ ఎదుట మహా ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మైదుకూరు డివిజన్ కార్యదర్శి పి.సి.కొండయ్య, రసూల్, చేతి వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ అధ్యక్షులు హరి, శివకుమార్, పాలయ్య, శ్యాం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రాంగణంలో శ్రమదానం

ములకల చెరువు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

ములకల చెరువు మండల కేంద్రం పీటీఎం రోడ్డు, జడ్పీ హైస్కూల్ సమీపంలో వెలసిన వీరాంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో ఆదివారం సేవా భారతి ఆధ్వర్యంలో ఎన్నో రోజులుగా పేరుకుపోయిన చెత్తా చెదారాలను తొలగించి పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో సేవా స్వయం సేవకులు రెడ్డప్ప, పురుషోత్తం, టీచర్ రమణప్ప, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిన రాయచోటి పింఛా ఆర్టీసి బస్సు

## - ప్రయాణికుల ఇక్కట్లు

రాయచోటి, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:



రాయచోటి నుండి సుండుపల్లి, పింఛా, రాయవరం ప్రయాణించే ప్రయాణికులకు ఒక వైపు రోడ్డు సమస్య, మరో అతి పెద్ద సమస్య ఆర్టీసి బస్సుల సమస్య. సోమవారం ఉదయం 5.40 గంటలకు పింఛా బయల్దేరిన బస్సు సుండుపల్లిలో నిలిచిపోయింది. ప్రయాణికులు అందించిన సమాచారం మేరకు రోజూ ఏదో ఒక బస్సు రిపేరుకు గురవుతున్నట్లు తెలిపారు. సమయానికి బస్సులు రాకపోవడం, వచ్చిన నాలుగు నుండి ఐదు బస్సులు ఒకేసారి ఒకే టైమింగ్‌లో వచ్చి వెళ్లడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే ఎన్నోమార్లు కంప్లైంట్లు వచ్చినా మారని డిపో అధికారు స్పందన, ప్రయాణికుల ఆగ్రహం.

# కార్మికులకు కనీస వేతనమివ్వాలి : ఏఐటీయూసీ

పెండ్లిమర్రి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



స్కీం కార్మికులు అయిన అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్ అంగన్‌వాడీ కార్యకర్తల తో కలిసి సోమవారం పెండ్లిమర్రి తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ నిరంతరం అందుబాటులో ఉండి శ్రమిస్తున్న మహిళా స్కీమ్ కార్మికులైన అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పేర్కొన్నారు. కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కల్పన, యూని యన్ నాయకులు నాగరత్న, సుబ్బమ్మ, చంద్రావతి, సుబ్బమ్మ.వి., తులసమ్మ, శ్రీదేవి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే,సుదా.ఎమ్మెల్సీ,గోవిందరెడ్డి

గోపవరం,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త;



మండలంలోని బేతాయిపల్లెలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే డా.దాసరి సుదా, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిలు ప్రారంబించారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఆయా శాఖాదికారులు తప్పని సరిగా సహకరించాలన్నారు. అదే విదంగా గ్రామీణాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను అన్నివేళలా అందిస్తూన్నామన్నారు. ఇప్పటికే మండలంలోని ఎలు గ్రామాలలో పలు రకాలైన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసామన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలొచ్చినా వెంటనే పరిస్కరించేందుకు ఆయా శాఖాదికారులు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపవరం మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను అంది స్తూన్నామన్నారు. మాజీ ఎంపిపి సరస్వతమ్మ పలు విషయాలపై ప్రసంగించారు. అనంతరం రాచాయిపేట.బుచ్చనపల్లె,బ్రాహ్మణపల్లెలలో ప్రభుత్వ పథకాలను ప్రారంబించారు. కార్యక్రమంలో గ్రామస్థాయి నాయకులు ప్రజలు

# గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

దువ్వూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో జహంగీర్ అనే వ్యక్తి గుట్కా ప్యాకెట్లు అమ్ముతుండగా ఎస్ఈబీకి సంబంధించిన సీఐ లలితాదేవి దాడులు నిర్వహించి సుమారు 300 ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారని ఎస్సై కేసీ రాజు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.1500 ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

రాయచోటి టౌన్, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:



ద్విచక్ర, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం రాయచోటి - మదనపల్లి రోడ్డు లోని ఎస్బీఎంఎస్ స్టైల్స్ శానిటరీ షాపు ముందు ట్రాఫిక్ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. మరికొన్ని చోట్ల ట్రాఫిక్ సూచిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. రోడ్లపై ద్విచక్ర, వాహనదారులు నియంత్రణ లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు వెళ్లకుండా ట్రాఫిక్ నియమాలు పాటించి ఒక పద్ధతి ప్రకారం వెళ్లడానికి ప్రమాదాలు జరగకుండా వాహనదారులకు అప్రమత్తం చేయడానికి రోడ్లపై ఈ సూచిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. ద్విచక్ర, వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్టులను ధరించాలన్నారు. సూచిక బోర్డులను గమనించి ద్విచ క్ర, వాహనదారులు ముందుకు వెళ్లాలన్నారు.

# మల్లయ్య కొండ శివునికి అఖండ జ్యోతి విరాళం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండ మహాశివునికి తంబళ్లపల్లె మండలం పరసుతోపు పంచాయతీ బురుజుకు చెందిన రామిగాని రెడ్డప్పరెడ్డి ఆయన కుటుంబం అఖండ జ్యోతిని బహూకరించారు. సోమవారం మల్లయ్య కొండ వేలాది మంది భక్తులతో కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు జుట్టు దేవరులు, సంతానం కోసం మొక్కుబడులు తీర్చుకోవడ జరిగింది. ఈ సందర్భంగా మల్లయ్య కొండ ప్రధాన అర్చకులు ఈశ్వరయ్య, మల్లికార్జున స్వాములు స్వామికి ప్రత్యేక పుష్పాలంకరణ, దూప దీప నైవేద్యాలు, అర్చనలు, అభిషేకాలు ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ కమిటీ మెంబర్లు, దేవాలయ శాఖ అధికారులు స్వామి దర్శనానికి క్యూలైన్లలో నిలబడి దర్శనం చేయించారు. వెలుగు మల్లమ్మ సంతాన లక్ష్మి గౌరీవేవి గుడిలో మహిళలు పెద్దఎత్తున ప్రత్యేక పూజలతో ముడుపులు కట్టారు. సంతానం కలిగిన దంపతులు తమ పిల్లల తలనీలాలను స్వామికి సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. కొండకు తరలి వచ్చిన వేలాది మంది భక్తులకు దేవాలయ శాఖతరుపున తాగునీరు, భోజన ఏర్పాటు చేశారు.

# గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి



ములకల చెరువు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు అధి కారులు చర్యలు చేపట్టాలని జడ్పీటీసీ మోహన్ రెడ్డి, ఎంపీపీ సాయిలీల కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సాయిలీల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. స్తానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన సేవలు అందిం చాలని ములకల చెరువు ఎంపీటీసీ ఆయుష్ చాంద్‌బాషా కోరారు. ఎంపీటీసీ ఆయుష్ చాంద్‌బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలు తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అయితే ములకల చెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత, జ్వరం వస్తే తెలిపే ధర్మా మీటర్ లాంటివి కూడా లేకుండా పోయాయయని, ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని రోగులకు మెరుగైన సేవలు అందించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీల ఉమా మహేశ్వర్, మండల జడ్పీటీసీ మోహన్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ గౌరీశంకర్ రెడ్డి, మండల ప్రత్యేక అహ్వానితులు మంత్రి సిద్దారెడ్డి, మండల ఎంపీడీవో రమేష్‌బాబు, వైద్యాధికారి అమరావతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాలసుబ్రమణ్యం, సర్పంచుల సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు,అధికారులు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనుల నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

చిన్నమండెం, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి పరచడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఈఈ మురళీ పేర్కొన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. ఈ క్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తరగతి గదులు నిర్మాణాలను తెచ్చిన ఇసుక, కడ్డీలు, సిమెంట్‌ను పరిశీలించారు. అలాగే పిల్లర్ల గుంతలు తనిఖీ చేశారు. పనులను వేగవంతంగా చేపట్టాలని ప్రధానోపాధ్యాయుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఏఈని ఆదేశించారు. అలాగే పాఠశాలలో పెండింగ్ ఉన్న ప్రాహరీ గోడ నిర్మాణంతో పాటు మంచినీటి బోరును కూడా వేయడం కొరకు చర్యలు తీసుకొంటామన్నారు. అనంతరం పాఠశాలలో పైకప్పు పాడైన గదులను పరిశీలించారు. అలాగే నడిగడ్డపల్లె, కేశాపురం, చిన్నమండెం ఉర్దూ హైస్కూలు, దిగువ గొట్టివీడు, మల్లూరు, అంగన్వాడీ పాఠశాలలో నాడు-నేడు పనులను పరిశీలించారు. నిర్మాణాలపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# సత్వరమే స్పందన అర్జీలు పరిష్కారం

గాలివీడు, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:



స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని బాధ్య తహశీల్దార్ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాలివీడు తహశీల్దార్ కార్యాలయంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. అలాగే ఇతర సమస్యలను పరిమితి సమయంలోపు పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్రెంటీస్ మేళాకు 77మంది అభ్యర్థులు ఎంపిక

తంబళ్లపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా శ్రీటీఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ఐటీఐలో 77 మంది అప్రెంటీస్ మేళాకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శేషారెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఐటీఐలో జరిగిన మేళాలో అమర్ రాజా బ్యాటరీస్, స్టార్ హెల్త్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ ఎంపికకు 190 మంది హాజరు కాగా అందులో 77 మందిని ఎంపిక చేసి వారి అర్హతను బట్టి వేతనాలు ఇస్తామని ప్రతినిధులు తెలిపినట్లు ఆయన చెప్పారు. అనంతరం అమర్‌రాజా ప్రతినిధి గురునాథ్, స్టార్ హెల్త్ ప్రతినిధి అనిల్ మాట్లాడుతూ సాంకేతిక ఈ ఐటీఐలో నాలుగున్నర దశాబ్దాలుగా శిక్షణ పొంది ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదగడం హర్షణీయమన్నారు. భవిష్యత్తులో సైతం విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేసి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ఈ అప్రెంటీస్ మేళాలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, అధ్యాపక బృందం, పలు కంపెనీల సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి

దువ్వూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



ప్రజల నుంచి స్పందన కార్యక్రమం లో వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని మండల తహసీల్దారు రమాకుమారి అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ఎక్కువగా తమ భూములు ఆన్‌లైన్, కొలతలు వేయాలని కోరగా వాటిని పరిష్కరిస్తామన్నారు. స్పందన కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



స్థానిక వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు త్రీ టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా త్రీ టౌన్ ఎస్సై రాజగోపాల్ యాదవ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దిశా యాప్, డయల్ 100, డయల్ 900, సైబర్ క్రైం, ర్యాగింగ్, మాదక ద్రవ్యాల అంశాలకు సంబందించిన శిక్షలు,వాటి వల్ల సమస్యలు పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారి షఫీవుల్లా,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శివోహం సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



శివోహం సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక అగస్త్యేశ్వరాలయంలో పట్టణంలోని వృద్ధులకు, పేదలకు, ప్రజలకు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

**PASSPORT MISSING**

Deekala Venkatamma W/o. D.Chinnaiah, D.No.6/, Ambedkar Nagar, Badvel, Anantharajupuram, Badvel (M), YSR Dist., Passport No. P304956 lose of My Passport at Rtc Busstand. Find out my cell No. 8520084697.

**పాసుపోర్టు పోయినది**

మదనపల్లె పట్టణంలోని గాంధీపురం డోర్ నెంబర్ 1-660 ఇంటిలో నివాసం వున్న జె.రెడ్డికుమారి అను నేను తన నివాసంను రామారావుకాలనీకి మార్పుచేస్తున్న సమయంలో రామారావుకాలనీ సమీపంలో L8192848 నెంబర్‌గల పాస్‌పోర్టు పోగొట్టుకోవటం జరిగింది. నా పాస్‌పోర్టు ఎవరికైన దొరికితే 9908839367 నెంబర్‌కు ఫోన్ చేసి ఇవ్వగలరని కోరుచున్నాను.

# కార్మికుల సమస్యలు పరిష్కరించండి : ఎఐటియుసి

మైదుకూరు సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



స్కీం వర్కర్స్ ఆశ,మధ్యాహ్నం భోజనం, అంగన్వాడీ, కార్మికుల కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్స్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎఐటి యుసి మైదుకూరు నియోజకవర్గ సమితి ఆధ్వ ర్యంలో మైదుకూరు తాసిల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సంద ర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పి.శ్రీరాములు, అంగన్వాడి జిల్లా అధ్యక్షు రాలు జి.చెన్నమ్మ, ఎఐటియుసి మైదుకూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఏ.వి. శివరామ్, ఎఐటియుసి మైదుకూరు నియోజకవర్గ అద్యకులు పి.భాస్కర్‌లు మాట్లాడుతూ నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో భాగంగా స్కీమ్ వర్కర్స్ ఆశా, మధ్యాహ్నం భోజనం, అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనం ఇస్తానని ఎన్నో వాగ్దానాలు చేసి నేడు గద్దెనెక్కిన తర్వాత చెప్పిన మాటలను తుంగలో తొక్కి శ్రమను దోపిడీ చేస్తూ నిరంకుశ పాలన చేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా కార్మికుల జిల్లా నాయకురాలు పి.వి.రమణమ్మ,సావిత్రి, హసీనా, షహనాజ్, మున్వర్, మధుమతి, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎబిజిబి నాగవరంశాఖ ఆధ్వర్యంలో కళాజాత

చిట్వేలి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త



డిపాజిట్లపై అత్యధిక వడ్డీ చెల్లిస్తున్న ఏకైక బ్యాంకు ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు అని నాగవరం బ్రాంచ్‌శాఖ మేనేజర్ ఎం.వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని తిరుమలశెట్టిపల్లెలో నాగవరం ఎపిజిబిశాఖ ఆధ్వర్యంలో ఆర్థిక, అక్షరాస్యతపై గ్రామ ప్రజలకు కళాజాత బృందం చేత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు అందిస్తున్న వడ్డీ వివరాలు, ఎటిఎం సౌకర్యం, ఉచిత డిపాజిట్ల లావాదేవీలు, అత్యంత భద్రతా బ్యాంకు లాకర్ల సదుపాయం తదితర అంశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. తీసుకొన్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ఎర్రగుంట్ల మండలం, ఇల్లూరి గ్రామానికి చెందిన ఓబులమ్మకు మోకాలి ఆపరేషన్ నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మెన్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ప్రొద్దుటూరుకు చెందిన పులిపాటి బాబు ద్వారా ఏ పాజిటివ్ రక్తాన్నీ దానం చేయించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. రక్త దాత అయినటువంటి పులి పాటి బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం చేయువారు సంప్రదించవలసిన నంబర్లు 8297253484, 9000879801.

## కెఓఆర్ఎం కళాశాలలో కౌషల్ ఆగ్మెంటేషన్ రీస్ట్రక్చర్స్ మిషన్ కోర్సెస్ ప్రారంభం

కడప, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



కడప నగరంలోని కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాల (కేఓఆర్ఎమ్)లో భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సర్టిఫికేట్ కోర్సెస్‌ను ప్రారం భించారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి వారు ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టిన స్కిల్ బేస్డ్ సర్టిఫికేట్ కోర్సెస్‌ను స్థానిక కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రారంభించారు. వెబ్ డిజైనింగ్ మల్టీమీడియా, ఎంబెడెడ్ టెక్నాలజీ, బ్లాక్ చైన్ టెక్నాలజీ, సోలార్ పి వి ఇన్‌స్టాల్ కోర్సెస్ ను ఈ రోజు ప్రారంభించారు. ఈ కోర్సెస్ ను చేసినవారికి మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది అని, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని కళాశాల ప్రిన్సిపల్ డా గిరిధర్ ఆకుల తెలిపారు. కోర్స్ పూర్తి చేసిన వారికి స్కిల్ ఇండియా వారి ఆధ్వర్యంలో పరీక్ష జరుగుతుందని, కళాశాల ఛైర్మన్ వెంకట శివా రెడ్డి, సెక్రటరీ లిఖిత రెడ్డి తెలిపారు. చంద్రకళ, మధుసూధన్ రావు, శ్రీను, రెడ్డి ప్రసన్న, అమీనుల్లః, వినోద్, తులసి కృష్ణలు పాల్గొన్నారు.

## చౌడమ్మ అమ్మవారిని దర్శించుకున్న భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త



మైలవరం మండలం వేపరాల గ్రామంలో జ్యోతుల సందర్భంగాచౌడమ్మ జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మద్దకం భాస్కర్, దనుంజయ, రాజారెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

జమ్మలమడుగు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త

జమ్మలమడుగు, పెద్దముడియం, రాజుపాలెం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సమాయకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేశ్వరిదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈనెల 14వ తేదీ సాయంత్రంలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించడం ఆనందదాయకం

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



రాష్ట్రంలోని 30 లక్షల మంది దివ్యాంగుల ఆకాంక్షలకు అనుగుణంగా, వికలాంగుల హక్కుల చట్టం - 2016 సెక్షన్ 34 ప్రకారం దివ్యాంగులకు ఉద్యో గావకాశాలలో, పదోన్నతులలో 4 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ, 1996 ఆంధ్ర ప్రదేశ్ సబార్డినేట్ సర్వీసు రూల్స్ ను సవరణ చేస్తూ, రాష్ట్ర కేబినెట్లో ఆమోదించడం, వైయస్సార్ కళ్యాణమస్తు పథకం లో భాగంగా వికలాంగులైన వ్యక్తులను వివాహం చేసుకున్న సకలాంగులకు లక్షా 50 వేల రూపాయల వివాహ ప్రోత్సాహక బహుమతిని ప్రకటించడం, దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపే చర్య అని, వికలాంగులకు గత ప్రభు త్వాలలో ఏదైనా మేలు జరిగిందంటే, అది నాడు దివంగత వైయస్సార్ ప్రభుత్వంలో, నేడు జగనన్న ప్రభుత్వంలోనే సాధ్యమైందని, అవయవాలు కోల్పోయి దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్న దివ్యాంగులకు జగనన్న ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని వివరించారు. అనంతరం సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుతాం : ఎస్ఎఫ్ఐ

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



పొద్దుటూరు పట్టణంలోని ఆర్స్ జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విద్యారంగాన్ని నిర్వీ ర్యం చేస్తూ కార్పొరేషన్ విద్యా వ్యవస్థను పెంచి పోషించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నాయని, వీటిని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని వారన్నారు. నూతన జాతీయ విద్యా విధానంవల్ల గ్రామీణ ప్రాంతంలోని పేద మధ్యతరగతి విద్యార్థులంతా విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని వారన్నారు. జీవో నెంబర్ 77 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ విద్యాసంస్థల్లో పీజీ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ వెంటనే ఇవ్వాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని వారన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను భక్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 19 మందితో నూతన పట్టణ కమిటీని ఎన్నుకోవ డం జరిగింది. అధ్యక్షులుగా సురేష్ కార్యదర్శిగా అభిలాష్, ఉపాధ్యక్షులుగా భాష, రవితేజ, నివాస్, సహాయ కార్యదర్శిగా ప్రవీణ్, ఫయాజ్, అభినయ్ కమిటీ సభ్యులుగా నాగేంద్ర, శివ, కిషోర్, సురేష్, రమేష్, నరేష్, రాహుల్, చింటూ, మనోజ్, కుమార్, అరుణ్, ప్రసాద్, రామ్మోహన్ లను ఎన్నుకోవడం జరిగింది.

## వైసిపి మళ్ళీ అధికారంలోకి రావాలి

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

గుర్రంకొండ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమ పథకాలు యధావిధిగా అమలు కావాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ మళ్ళీ అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం గడపగడపకూ వైసిపి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మర్రిమాకులపల్లి, అమిలేపల్లి గ్రామాలలోని ప్రజలను కలిశారు. ప్రతి ఇంటికీ వెళ్ళి పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించారు. అక్కడ పరిష్కారంకాని సమస్యలను సంభంధిత అధికారులకు చెప్పి పరిష్కరించాలని కోరారు. గడపగడపలోని సమస్యలు తిరిగే తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వా నితులు అప్పల్ల, జెడ్‌పిటిసి ముక్తియార్‌అలీఖాన్, మాజీ ఎంపిపి నక్కా చంద్ర శేకర్, సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, జమీర్‌అలీఖాన్, ఎంపిటిసి ఖధీర్, నూర్, నాయిని శివశంకర్, నాగరాజ, రమన, బాబురెడ్డి, చిన్న మస్తాన్ రెడ్డి, అభిలాష్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామమెహన్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## స్పందన సమస్యల పరిష్కారానికి చర్యలు

### ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



స్పందనాలో ప్రజలు విన్నవించే ప్రజాసమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన స్పందనా కార్యక్రమంలో మదనపల్లె, తంబళ్ళపల్లె,పీలేరు నియోజకవర్గాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను ఆర్డీఓకు విన్నవించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యను బట్టి గడువులోపు పరిష్కరించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం జరిగే స్పందనా కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపాలిటిలో జరిగిన స్పందనా కార్యక్రమంలో ప్రజలు ఛైర్‌పర్సన్ మనూజారెడ్డికి సమస్యలను విన్నవించారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

## అంగన్వాడీ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

బద్వేలు రూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :



బద్వేలు తహసీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని ఏఐటియుసి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఇండ్ల నాగేష్, ఇమ్మానియేల్ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దా రుకు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాల ని, పనిచేసే ప్రదేశాలలో మహిళలకు పని భద్రత కల్పించాలన్నారు. విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా జగనన్న గోరుముద్ద పథకానికి మెస్ ఛార్జీలు పెంచాలని, అంగన్వాడీ, మిడ్ డే మీల్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దారుకు విన్నవించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జయమ్మ, సునీత, జయలక్ష్మీ, అనంతరావు, కళ్యాణ్, కోనయ్య, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటిన్ ప్రారంభం

కలికిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



పీలేరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్, టిడిపి నాయకులు సందీప్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటిన్‌ను ప్రారంభించారు. పేదలకు టిడిపి నాయకులు అన్నదానం నిర్వహించారు. పేదలు, టిడిపి నాయకులు, కార్యకర్త లు అధికసంఖ్యలో కార్యక్రమం వద్దకు చేరుకొని భోజనం చేశారు. కార్యక్రమం లో మండల టిడిపి ఉపాధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, మండల టిడిపి సీనియర్ నాయకులు వాటర్‌షెడ్‌రవి, సహదేవరెడ్డి, రాజంపేట టిడిపి పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, మేడికుర్తి మాజీ ఎంపిటిసి జనార్ధన్‌గౌడ్, మైనార్టీ నాయకులు ముస్తపా హజరత్, వేంపల్లి అబ్దుల్‌ఖాదర్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, కంభం వెంకటరమణారెడ్డి, సాహూర్, అఫ్రోజ్‌బాషా, మాజీ జడ్పిటిసి మాలతి, టిడిపి మహిళా నాయకురాళ్ళు రోజారాణి, ఆంజమ్మ, పద్మ, మర్రికుంటపల్లె సర్పంచ్ రెడ్డిరామ్, నాయకులు పూర్ణచంద్ర, ఎం.ఆనందరెడ్డి, చిన్నరెడ్డెయ్య, శంకరయ్య, చెల్లయ్య, హేమాంబర్, రాజేష్ పలువురు పాల్గొన్నారు.

## 15న తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా : సిపిఐ

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



రాష్ట్రంలో వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 15న మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్నాకు మండలంలోని రైతాంగం కదలి రావాలని సిపిఐ నాయకులు రామయ్య సుబ్బరాయుడులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నంగనూరు పల్లె, రేగల్లె పల్లె, కల్లూరులో రైతులను కోరుతూ వారు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను 2020లో తీసుకొచ్చిందని వాటిని ఉత్తరాధి రైతాంగం వీరోచితంగా పోరాడితే ప్రధాని మోడీ వెనక్కి తగ్గి రద్దు చేసి, తిరిగి ఇప్పుడు చాప కింద నీరులా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయ పంపు సెట్లకూ విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు అధికారులచే వొత్తిడి తెస్తున్నారని విమర్శించారు. పర్యవసానంగా 3 నెలలకోమారు కేంద్ర విద్యుత్ నూతన సంస్కరణల్లో భాగంగా దినదినం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నట్లు విద్యుత్ బిల్లులు పెరుగుతాయని, ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోతే రైతులు అప్పుల పాలు కావాల్సిందేనని తెలిపారు అనంతరం స్థానిక తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు చంద్రశేఖర్, ఆశావర్కర్స్ యూనియన్ మహిళా నేతలు శ్రీదేవి, లలిత, శివ జ్యోతి, పుష్పలత, రామ లీల, భాగ్యమ్మ, మాబు చాన్, కల్యాణి, సాలమ్మ సమితి సభ్యులు వై.హరి, కసెట్టి సురేష్ కుమార్ లు పాల్గొన్నారు.

## మైదుకూరు హైస్కూలు ఉపాధ్యాయులకు సన్మానం

మైదుకూరు సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



తెలుగు భాషా దినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పురస్కారాలను అందుకున్న మైదుకూరు జిల్లా పరిషత్ హైస్కూలు ఉపాధ్యా యులైన తవ్వా ఓబుల్‌రెడ్డి, జి. పద్మనాభయ్య లను ఆ హైస్కూల్ ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సత్కరించారు. గిడుగు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గతనెల 29న విశాఖపట్నంలో ఉపాధ్యాయుడు ,రచయిత తవ్వా ఓబుల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ తెలుగు భాషా పురస్కారాన్ని, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పద్మనాభయ్య జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్న నేపథ్యంలో ఈ సత్కార కార్యక్రమం జరిగింది. ప్రదానోపాధ్యాయు రాలు రమాదేవి అధ్యక్షత వహిస్తూ మైదుకూరు హైస్కూలు నుండి ఇద్దరు ఉపాధ్యాయులకు పురస్కారాలు లభించడం హర్షనీయమని పేర్కొన్నారు. ఉపా ధ్యాయులు ఎల్. సూర్యనారా యణరెడ్డి, ఏ. బాలగంగాధరరావు, ఏ. శ్రీనివాసులు, రెహమాన్, నరేంద్ర, సుభద్రమ్మ, మాధవీలత, జ్యోతిప్రియ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలే దేశానికి భవిష్యత్తు

### శ్రీశ్రీ దత్తవిజయానంద తీర్థస్వామిజీ

మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



పిల్లలు భక్తిభావనాలతో మంచి ఉద్దేశంతో ఉంటే దేశమంతా బాగుంటుందని పిల్లలే దేశానికి భవిష్యత్ అని శ్రీశ్రీ దత్తవిజయానంద తీర్థస్వామిజీ అన్నారు. విశ్వరూప విజయయాత్రలో భాగంగా మదనపల్లెకు విచ్చేసి రెండు రోజులు పాటు ఆధ్యాత్మిక సేవలో గడిపారు. బెంగుళూరురోడ్డులోని దత్తకొండ శ్రీగణపతి సచ్చిదానంత ఆశ్రమంలో శ్రీ రాజరాజేశ్వరీదేవిపూజ, శ్రీ ఆదిత్యాధి నవగ్రహ సమేత, మహాగణపతి యాగంలో పాల్గొన్న స్వామీజి రెండరోజైన సోమవారం పట్టణంలో సంకీర్తనపాదయాత్ర నిర్వహించారు. ఉదయం కురవంకలోని భువనేశ్వరీ దేవాలయాన్ని సందర్శించి ఆలయం లోపన శ్రీచక్ర ప్రతిష్టాపన, స్పటిక శివలింగం, అభయాంజనేయస్వామి, అనంత పద్మనాభస్వామి విగ్రహాలను దర్శించు కొన్నారు. ఆలయ నిర్మాణ దాత వెంకటేస్‌స్వామితో కలసి పట్టణంలోని వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులతో నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సంకీర్తన పాదయాత్ర 5కిలోమీటర్ల మేరా పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా బుగ్గకాలువలోని ఎన్‌విఆర్ కళ్యాణ మండపంకు చేరుకొంది. అనంతరం స్వామీజి భక్తులు, విద్యార్థులనుద్దేశించి అనుగ్రహబాషణం చేశారు. దత్తపీకం ఆధ్వర్యంలో హైదరాబాద్, నూజివీడు, చెన్నై, మైసూర్, బెంగుళూరులో నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. యోగసనాలు పిల్లలు చేస్తే భయంపోయి జ్ఞాపక శక్తి పెరిగి ఏకాగ్రత అలవరచుకోటమే కాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు. ప్రతి ఒక్కరికి భగవంతుని కృప, గురుదేవుడి అనుగ్రహం ఎల్లవేలలా అందరికి ఉండాలని విద్యార్థులను ఆశీర్వదించారు. దత్తపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచిదానంద స్వామీజి ఆశీస్సులతో మదనపల్లె ఆశ్రమంలోని దేవాలయ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో నందకుమార్, విజయేంద్ర, చంద్రశేఖర్, నాగరాజు, వసంతకుమార్, వెంకటరామిరెడ్డి, బాలాజి, ఆశీర్వదించి అభినందించారు. స్వామీజి పర్యటన సందర్భంగా వన్ టౌన్ సిఐ ఈదుర్‌బాషా, ఎస్ఐ లోకేష్, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## కొడాలినానిని అరెస్టు చేయాలని వినతి

మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 420గాళ్ళను ప్రోత్స హిస్తున్నారని ఇది పార్టీకే బ్రస్టు పట్టిస్తారని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి వెంకటేష్ ముఖ్యమంత్రిని హెచ్చరించారు. టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానకరంగా మాట్లా డిన వైసిపి ఎమ్మెల్యే కొడాలినానిని ఆరెస్టు చేయాలని రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నిమ్మనపల్లె సర్కిల్‌లోని తన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ మంత్రి పదవి పోయినా కొడాలినాని మంత్రిపదవి కోసం చౌకబారు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. జగన్ మెప్పుపొంది మళ్లీ మంత్రి పదవిని తెచ్చుకోవడానికి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. నారా లోకేష్, భువనేశ్వరీలను తిటిస్తూ జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు. తక్షణమే నానిని అరెస్టు చేయకపోతే రాజకీయ నాయకులకు విలువలు పోతాయన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుకన్య సమృద్ధి యోజన మహోత్సవాలు విజయవంతం

కలికిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



కలికిరి పంచాయితీ ఆవరణంలో సోమవారం వాల్మీకిపురం డివిజన్ తపాలా ఇన్స్‌పెక్టర్ ఎం.విజయభాస్కర్ కలికిరి తపాలాశాఖ సబ్ పోస్టుమాస్టర్ ఎం.నిరంజన్‌కుమార్ ఆద్వర్యంలో సుకన్య సంవృద్ధి యోజన మహోత్స వాల కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం నుంచి చిన్నారుల తల్లిదండ్రులు అధికసంఖ్యలో హాజరయ్యారు. నిరంజన్ కుమార్ సుకన్య సంవృద్ధి యోజన పథకం గురించి వివరించారు. ఈపథకం 0-10ఏళ్ళలోపు చిన్నారులకు వర్తిస్తుందన్నారు. కలికిరి సర్పంచ్ ఆర్.ప్రతాప్ కుమార్‌రెడ్డి 50మంది పేద కుటుంబాల చిన్నారులకు సర్పంచ్ తమ సొంత నిధులతో ఒకొక్క రికి రూ.250చొప్పున పొదుపుఖాతా ప్రారంభించి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకొన్నారు. మండలంలోని ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్, ఏసిడిపిఓ క్రిష్ణమంజిరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రోహిణి, పంచాయితీ సిబ్బంది, పంచాయితీ వార్డు మెంబర్ ఖాదర్‌బాషా, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.రైటప్: సుకన్య సంవృద్ధియోజన కార్యక్రమంలో మాట్లాడుతున్న నిరంజన్‌కుమార్

## కొడాలి నానిని అరెస్టు చేయాలి

కురబలకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానకరంగా మాట్లా డిన వైసిపి ఎమ్మెల్యే కొడాలినానిని ఆరెస్టు చేయాలని అన్నమయ్య జిల్లా టిడిపి బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన అంగళ్ళులోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంత్రి పదవి పోయినా కొడాలినాని మంత్రి పదవి కోసం చౌకబారు వ్యాఖ్యలు చేయడం తగ దన్నారు. జగన్ మెప్పు పొంది మళ్లీ మంత్రి పదవిని తెచ్చుకోవడానికి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. తక్షణమే అరెస్టు చేయకపోతే రాజకీయ నాయకులకు విలువలు పోతాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రుద్రా బాలక్రిష్ణ, వైస్‌ఎంపిపి వెంకటరమణ, మాజీ ఎంపిటిసి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎంపిడివోకు తీవ్రగాయాలు

పెద్దమండ్యం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దమండ్యం ఎంపిడివో శ్రీధర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. మదనపల్లె నుండి అత్తగారిఊరుఅయిన గుర్రంకొండ మండలం తళారివారిపల్లెకు కారులోవస్తూ మార్గమద్యంలో చెట్టుకు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో ఎంపిడివోఒక్కరే కారు నడుపుకుంటూ వచ్చినట్లు సమాచారం. కారునుజ్జు నుజ్జు అయ్యింది. తీవ్రగాయాలు కావడంతో బెంగళూరుకు తరలించి చికిత్సలు అందిస్తున్నట్లు వారిబందువులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన ఎంపిడివోశ్రీధర్ త్వరగా కోలుకోవాలని మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రార్థించారు.

## ఉపాధ్యాయులు నిజాయితీపరులు: ఎంఈవో

పెద్దమండ్యం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలంలో ఉపాధ్యాయులు చాలఉత్తమమైన నిజాయితీపరులని ఎంఈవో మనోహర్ కితాబి చ్చారు. ఈనెల9నజరిగినమండల సమావేశంలో ఉపాధ్యాయుల తీరు సరిలేదని ప్రజాప్రతినిధులు ఎంఈవో మనోహర్‌ను ప్రశ్నించారు. నాడు- నేడుపనుల్లో చాలా వరకూ ప్రధాన ఉపాధ్యాయులు ఎలాంటి సమాచారం లేకుండా పాఠశాల కమిటీ ఛేర్మెన్ ను ఆడిస్తూ ఒకేసారి నాలుగైదు చెక్‌బుక్కులో సంతాలు పెట్టించుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. వాటిపై సోమవారం ఉపాధ్యాయులచే ఎంపిడివో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అందరు ప్రజా ప్రతినిధులు ఎ ంపిటీసీలు హాజరయ్యారు. జరిగిన చిన్నచిన్న పొరపాట్లు తప్పులు పునరావృతంకాకుండా నాడునేడు పనులకుకావాల్సి న వస్తుసామాగ్రిని సంబందిత ప్రజాప్రతినిధులను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంఈవో సూచించారు. ఉపాధ్యాయలు పొరపాట్లుచేసినా పాటశాలల్లో పరిష్కరించుకోవాలని సమావేశల్లో కాదని అన్నారు. పనులను ఛేర్మెన్ సర్పంచ్ లతో సంద్రించి వారిసూచనలమేరకు పనులునిర్వహించి సాద్యం కాని పనులను మాకు చెప్పి చేసుకోవాలని ఎంపిపి పూర్ణచంద్రికారమేష్ అనా న్నరు. కార్యక్రమంలో సర్పంచ్ బాషా, ఎంపిటీసిలు జయరాం, చంద్రా, కోఆప్షన్ ఖాదర్‌వల్లి, టీచర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్లీనరీని జయప్రదం చేయండి

### - ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



రాయలసీమ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని కడప నగరంలోని శ్రీహరి డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ సెప్టెంబరు 18, 19 తేదీల్లో నంద్యాల వేదిక ఈ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జరుగుతున్నాయని రాయలసీమ అభివృద్ధి కోసం సీమలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల సత్వర పూర్తి కోసం నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరుతూ రాయలసీమ విద్యార్థి సంఘం ఆర్ఎస్‌యూ అనేక పోరాటాలు చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో రాయలసీమ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్లీనరీ ఈనెల 18, 19 తేదీల్లో రెండు రోజుల పాటు నంద్యాలలో జిల్లాలో జరుగుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విభజన హామీలు సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఈ ప్లీనరీకి దాదాపు 200 మంది ప్రతినిధులతో జరుగుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు రాయలసీమ మేధావులు ఈ ప్లీనరీకి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి సంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు చెన్నకేశవరెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.

## ఐటీఐ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త



కడప నగరంలోని ప్రభుత్వ పారి శ్రామిక శిక్షణ సంస్థ ఐటీఐలో ఇన్‌ఛార్జి ఏడీగా కొనసాగుతున్న రత్నరాజు డిప్యూ టేషన్ రద్దు చేయాలని ఆయన స్థానం లోకి పంపించాలని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ గవర్నమెంట్ ఐటీఐలో రెగ్యులర్ ప్రిన్సిపల్‌ను తక్షణమే నియమించాలని ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన డీఆర్‌డీఓ గంగాధర్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఏడీ రత్న రాజు విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఐటీఐ మొదటి సంవత్సరం విద్యార్థుల దగ్గర నుంచి రికార్డుల పేరుతో అనధికారికంగా రూ.1500 వసూలు చేస్తున్నారని కడప జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ 1979 నుంచి కొనసాగుతోందని ఇక్కడ చదివే వేలాది మంది విద్యార్థులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. వేలాది రూపాయలు విద్యార్థుల నుంచి అనధికారికంగా వసూలు చేసి మాస్ కాపీయింగ్‌కు పాల్పడిన సంఘటన కూడా ఏర్పడిందన్నారు. అతని ఫోన్ కాల్స్ ఆధారంగా క్షుణ్ణంగా తనిఖీ చేసి ఇన్‌ఛార్జి ఐటీఐ ప్రిన్సిపల్ రత్న రాజును తక్షణమే తొలగించి రెగ్యులర్ ప్రిన్సిపల్‌ను నియమించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు శ్రీనివాస్, తేజ పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ కేడెట్స్‌కు అభినందనలు

జమ్మలమడుగు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



సికిందాబాద్‌లో నిర్వహిం చిన ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంప్‌న కు ఎంపికై పాల్గొన్న సాయి పరమేశ్వర డిగ్రీ కాలేజీ విద్యార్థులను ప్రిన్సిపల్ నాగేశ్వర్‌రెడ్డి అభినందించారు. ఈ క్యాంప్‌కు ఎస్పీ డిగ్రీ కాలేజీ నుంచి 10 మంది విద్యార్థులు వెళ్లినట్లు తెలిపారు. ఈ క్యాంప్‌లో సైనికులతో పాటు కఠోర శిక్షణను ఎటువంటి సమస్యనైనా ఎదుర్కోగల ధైర్యసాహసాలను నేర్పించారని తెలిపారు. ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ పొన్నతోట రాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం జరగబోయే ఎన్‌సీసీ సెలక్షన్‌లకు ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులందరూ ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కోరారు.

## సీఎం జగన్‌కు పాలాభిషేకం

జమ్మలమడుగు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



జమ్మలమడుగు వైసీపీ కార్యాలయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నూతన పతకాలకు శ్రీకారం చుడుతున్న సందర్భంగా శాసన సభ్యులు డా.మూలె సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని బడుగు, బలహీన వర్గాలు, ముస్లిం సోదరులు జగనన్న చిన్న పటానికి పాలాభిషేకం చేసి కేక్‌కట్ చేసి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నిర్ణీత ధరలకే ఎరువులు విక్రయించాలి

దువ్వూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రకటించిన నిర్ణీత ధరలకే ఎరువులు విక్రయించాలని వ్యవసాయ శాఖ ఏడీఏ సుబ్బారావు అన్నారు. సోమ వారం మండల కేంద్రమైన దువ్వూరు లోని ఎరువుల దుకాణాలను కడప ఏడీఏ సుబ్బారావు, మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తనిఖీ చేశారు. ఇటీవల వ్యవసాయ శాఖ కడపలో పనిచేసే ఏడీఏని దువ్వూరులో దుకాణాలు తనిఖీ చేయాలని ఆదేశించారు. దువ్వూరులోని 3 రసాయనిక ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాదారులు ఎరువుల బస్తాపై ఉన్న రేటుకే అమ్మాలన్నారు. ప్రతి రైతుకు సంబంధించిన ఆధార్ కార్డును నమోదు చేసి ఈ పాస్ నందు ఎరువులు వివరాలు తెలిపి వాటి బిల్లును ఈ పాస్ మిషన్ ద్వారా ఇవ్వాలన్నారు. దుకాణంలో ఎన్ని రకాల ఎరువులు ఉన్నాయో అవి రైతులకు కనిపించేలా చూడాలన్నారు. లైసెన్సు ధ్రువీకరణ పత్రం కనపడేలా ఉండాలని ఈ నిబంధనలు పాటలించాలన్నారు. ఎరువుల దుకాణాలకు చెందిన స్టాక్ రిజిష్టరు, బిల్లు పుస్తకాలు పరిశీలించారు. అనంతరం పలు సూచనలు చేశారు.

## నైతిక విలువలు శాస్త్రీయతపై అవగాహన

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

వైఎంఆర్ కాలనీలో సరోజనీ హైస్కూలు నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నైతిక విలువలు - శాస్త్రీయతపై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.సరస్వతమ్మ ప్రసంగిస్తూ వినడం ద్వారానే గొప్ప వారవుతారని విద్యార్థులకు హితవు పలికారు. అనంతరం జవివే జిల్లా నాయకులు ఆరవేటి చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ నైతిక విలువలతోటే దేశాభివృద్ధి అని స్పష్టం చేశారు. శాస్త్రవేత్తలు కనిపెట్టిన రైలు, బస్సు, విమానం ద్వారానే దూరపు ప్రయాణాలు చేస్తున్నామని, వారికి మనం రుణ పడి ఉన్నామన్నారు. విద్య ద్వారానే మూఢనమ్మకాలు తొలగుతాయని, కావునా ప్రతి ఒక్కరూ చదవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరినాథ్‌బాబు, రవివర్మ, పద్మజ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమమద్యం కేసులో ఇద్దరు అరెస్టు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

అక్రమ కర్నాటక మద్యం తరలిస్తున్న ఇద్దరిని సోమవారం ఎస్ఈబి మొబైల్ పెట్రోలింగ్ పార్టీ ఎస్ఐ రాజశేఖర్ అరెస్టు చేశారు. కురబలకోట మండలం ఎరబల్లికిచెందిన వెంకటరెడ్డి(43) అదేగ్రామానికి చెందిన సుదర్శన్‌రెడ్డి(41)లు గత కొంతకాలంగా కర్నాటక రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యంను తెచ్చి తంబళ్ళపల్లె, మదనపల్లె నియోజకవర్గంతో పాటు స్థానికులకు విక్రయించేవారు. ఈ క్రమంలో సోమవారం పోలీసులు కురబలకోట మండలం కంటేవారిపల్లె క్రాస్ వద్ద కాపుకాయగా నిందితులు ఇద్దరూ తన ద్విచక్రవాహనంలో రూ.15వేలు విలువైన టెట్రాప్యాకెట్లు తరలిస్తుండగా పోలీసులు వీరిని పట్టుకొన్నారు. వీరి వద్ద నుంచి ద్విచక్రవాహనంస్వాధీనం, టెట్రాప్యాకెట్లు స్వాధీనంచేసుకిన కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు.

## కమిటీల పేరుతో కాలయాపన తగదు

**వేంపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**



ఆర్జీయూకేటీ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు జీతాలు పెంచేందుకు కమిటీల పేరుతో కాలయాపన చేయడం తగదని కాంట్రాక్టు అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రిపుల్ఐటీ ప్రాంగణంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద సోమవారం అధ్యాపకులు తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు రూ.57వేల నుండి రూ.62వేల వరకు జీతాలు పెంచారని, కానీ ఇక్కడ పనిచేస్తున్న మాకు రూ.30వేల నుండి రూ.40 వేల వరకు మాత్రమే ఇవ్వడం ఎంతవరకు న్యాయం అని వారు వాపోయారు. ట్రిపుల్ఐటీలో చదువుతున్న విద్యార్థుల బోధనకు ఎలాంటి ఆటంకం లేకుండా తాము శాంతియుతంగా పోరాటం చేస్తున్నామని, మా ఆవేదన అర్థం చేసుకుని తమపై దయ చూపాలని విన్నవించారు.

## రాష్ట్రంలో ఆడబిడ్డలకు అండగా సీఎం జగనన్న

**– పులివెందులలో జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం**

**పులివెందుల రూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**



ఏపీలో ఆడబిడ్డలకు అండదండగా ముఖ్యమంత్రి జగనన్న నిలుస్తున్నారనడానికి కల్యాణమస్తు, షాదీతోఫా పథకాల ప్రకటనలే మరోసారి నిదర్శనం అని ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధ్‌రెడ్డి, మైనార్టి నాయకుడు నూరుల్లాలు పేర్కొన్నారు. సోమవారం పులివెందులలోని బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టి నాయకుల ఆధ్వర్యంలో కల్యాణమస్తు, షాదీతోఫా పథకాలను స్వాగతిస్తూ స్థానిక ఆర్టీసీ బస్టాండు కూడలి వైఎస్ఆర్ కూడలిలో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంద్భంగా మైనార్టి నాయకుడు నూరుల్లా మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు, ఇతర భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు లబ్ధిచేకూరే విధంగా వైఎస్ఆర్‌తోఫా కింద మైనార్టిలకు రూ.లక్ష, కల్యాణమస్తు పథకం ద్వారా ఎస్సీలకు రూ.లక్ష, ఎస్సీల కులాంతర వివాహాలకు రూ.1.20లక్షలు, బీసీలకు రూ.50వేలు, కులాంతర వివాహాలకు రూ.75వేలు, విభిన్న ప్రతిభావంతుల వివాహాలకు రూ.లక్ష, భవన నిర్మాణ కార్మికులకు రూ.40వేలు అందించనున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మైనార్టి నాయకులు, ఇతర సంఘాల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## 14న మండల సర్వసభ్య సమావేశం

**పులివెందుల రూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**

పులివెందుల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 14న నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పులివెందుల ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## దివ్యాంగ చిన్నారులకు విద్యాసామాగ్రి వితరణ

**పులివెందుల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**

పులివెందులలోని భవిత కేంద్రంలో సోమవారం ఫిజియోథెరఫి దినోత్సవం సందర్భంగా ఈ సంద్భంగా శారీరక వికలాంగులు, దివ్యాంగ చిన్నారులకు రిటైర్డ్ టీర్ కొండ్రెడ్డి వీరారెడ్డి విద్యాసామాగ్రి వితరణగా అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మానవత సంస్థ అధ్యక్షుడు డి.వి.కొండారెడ్డి, దివ్యాంగులైన పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ఫిజియోథెరఫి ఆవశ్యకతను, దానివలన కలిగే ప్రయోజనాలను వివరించారు. భవిత స్కూల్ టీచర్స్ ప్రకాశమ్మ, స్వాతిలు మాట్లాడుతూ పులివెందుల భవిత కేంద్రంలో ప్రతిసోమవారం దివ్యాంగులకు శిక్షణ పొందిన ఫిజియోథెరఫిస్టు ద్వారా శారీరక చికిత్స కార్యక్రమాలు నిర్వహిస్తామని, అవసరమైన ప్రతి దివ్యాంగుడు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం దివ్యాంగ చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నమ్మ, ఫిజియోథెరఫిస్టు లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

## 7 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

**చిట్వేలి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త**

పరిసర ప్రాంతాల ప్రజల దగ్గర నుంచి సేకరించి నెల్లూరుకు అక్రమంగా తరలిస్తున్న సుమారు 7 టన్నుల రేషన్ బియ్యాన్ని రాపూరు రోడ్డు తిమ్మాయపాళెం ఎస్‌టికాలని వద్ద రాజుకుంట పంచాయతి రెవెన్యూ అధికారి రఘుపతి స్వాధీనం చేసుకున్నట్లు మండల రెవెన్యూ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. కాగా పట్టుబడిన బియ్యాన్ని మంగళవారం రైల్వేకోడూరులోని గోడౌన్‌కు తరలించనున్నట్లు తాను తెలిపారు.

## రాయచోటి ఆర్సీటి డిపో ఎదుట ధర్నా

**రాయచోటి, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:**



రాయచోటి ఆర్సీటి డిపో ఎదుట ఆర్టీసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సోమవానం నేషనల్ మజ్దూర్ యూనిట్ ఆధ్వర్యంలో గేట్ ధర్నా నిర్వహించారు. డిపో కార్యదర్శి ఏరియా బాషా మాట్లాడు తూ అన్ని డిపోల్లో డిజిటల్ ఛార్జ్‌లు అమలు చేయాలన్నారు. రద్దు చేసిన సర్వీ సులు పునరుద్దరించాలని, నిబంధనల మేరకు ప్రమోషన్ కల్పించాలని, అన్ని విభాగాల్లో ఖాళీలు భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలనాథ్, అహ్మద్, గ్యారేజ్ కార్యదర్శి హరినాథ్‌బాబు, బాల నరసింహులు, విజయ్‌కుమార్, ప్రసాద్, నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించండి

**రాయచోటి టౌన్, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:**



పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, దోమ డెంగ్యూ చికెన్ గున్యా, బోదకాలు, మలేరియా మెదడువాపు వ్యాధుల భారినపడకుండా కాపాడుకోవచ్చని మాధవరం ఆరోగ్య కార్యకర్త యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. త్రాగునీటి బోరు వద్ద మురుగు నీరు నిల్వ లేకుండా చేయాలని, దోమల పునరుత్పత్తి కేంద్రంగా మారకుండా చేయాలని, బోరు నీరు వీధులలో పారకుండా జాగ్రత్తలు పాటించాలని, దోమ తెరలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వర్షపు నీరు నిల్వ లేకుండా చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వరబాధితుల నుండి రక్తపూత నమూనాలు సేకరించి మందులు, మాత్రలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున, ఆశా కార్యకర్త కె. గీతరాణి తదితరులు పాల్గొన్నారు.

## గొంతుకోయబడ్డ చుక్కా రామయ్య మృతి

**చిట్వేలి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త**



చిట్వేలి మండల పరిధిలోని గట్టుమీద పల్లె గ్రామానికి చెందిన చుక్క రామయ్య ఆదివారం గుర్తు తెలియని వ్యక్తుల చేత హత్యాయత్నం చేయబడగా తీవ్ర ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతనిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలియజేశారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి కుటుంబీకులకు అప్పగించినట్లు వారు తెలిపారు.

## డిప్యూటి తహశీల్దార్‌గా జి. సురేందర్ రెడ్డి

**సుండుపల్లి సెప్టెంబర్ 12ప్రభాతవార్త:**



సుండుపల్లి డిప్యూటి తహశీల్దార్ సురేందర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చిన్నమండెం మండలం నుండి సుండుపల్లికు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూశాఖలో రైతు, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జెఈఈలో మెరిసిన ఆణిముత్యం

**రామాపురం, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:**



ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన జెఈఈ అడా వ్‌న్ స్ పరీక్షల్లో అన్నమయ్య జిల్లా రామాపురం మండలం కల్ప నాయిని చెరువు గ్రామానికి చెందిన జడ వెంకట యశ్వంత్ 2078 ఆల్ ఇండియా ర్యాంకు సాధించాడు. ఓబిసి కింద 326 ర్యాంక్ సాధించారు. తండ్రి నాగరాజ ఉపాధ్యాయు డు, తల్లి జయలక్ష్మీ గృహిణిగా ఉన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను ఈ ర్యాంకు సాధించడానికి కారణమైందని ఆ విద్యార్థి పేర్కొన్నారు. కుటుంబంలో అందరూ ఉపాధ్యాయులు. అక్క డాక్టర్ వృత్తిలో కొనసాగుతంది. భవిష్యత్‌లో తాను ఐఏఎస్ సాధించాలనేదే తన ఆకాంక్షని అభి ప్రాయం వ్యక్తం చేశారు. కుటుంబీకులు, బంధువులు స్నేహితులు అందరూ జడ వెంకట యశ్వంత్‌ను

## సమస్యలు పరిష్కరించాలని స్పందనలో ఆర్డీవోకు వినతి

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :**



మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరు రోడ్ 9వ వార్డు ఆంజనేయ నగర్ కొలిమి వీధి సందులో దీర్ఘకాలంగా నెలకొన్న డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలు పరిష్కరించాలని సోమవారం వార్డులోని గుబ్బా వెంకట సుబ్బయ్య, మెంటా అశోక్, తులసి వెంకట శివ నారాయణ, తులసి మెడికల్స్ తులసి శివ కుమార్, పెంచలయ్య, పుల్లంరాజు, నిఖిలేష్, హరితోపాటు పలువురు వార్డు ప్రజలు స్పందనలో రెవిన్యూ డివిజనల్ అధికారి ఆకుల వెంకట రమణకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వార్డు ప్రజలు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కొలిమి వీధి సందులో డ్రైనేజీ కాలువ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం తప్పడం లేదని, ముఖ్యంగా వర్షాలు పడినపుడు రోడ్లపైనే నీరంతా స్తంభించి దుర్వాసనతో, దోమల వ్యాప్తితో అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. గత ఎన్నికల సమయంలో వార్డులోకి వచ్చిన నాయకులకు కూడా డ్రైనేజీ కాలువల సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయినప్పటికీ అధికారులు గానీ, నాయకులు గానీ ఇప్పటి వరకూ కొలిమి వీధి సందులో నెలకొన్న డ్రైనేజీ కాలువ సమస్యపై చొరవ చూపాలని, ఇలాగే జరిగితే రాబోయే వర్షా కాలంలో రోడ్డుపైనే నీరు స్తంభించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని, కావున అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ కొలిమి వీధి సందులో తక్షణమే డ్రైనేజీ కాలువలు, నూతన సీసీ రోడ్లను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలందించే విధంగా చొరవ చూపాలని వారు కోరారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో రూ.130 కోట్లు ప్రత్యేక నిధులతో అన్ని వీధులలో 60 శాతం పైగా పనులు పూర్తి కావస్తున్నా 9వ వార్డు మరియు 10వ వార్డుకు చెందిన కొలిమి వీధిలో మాత్రం సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం జరగలేదన్నారు. స్పందించిన ఆర్డీవో ఆకుల వెంకట రమణ మాట్లాడుతూ ఆంజనేయ నగర్ కొలిమి వీధి సందులో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిశీలించి, అక్కడ ప్రజలకు అవసరమైన డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్డు నిర్మాణం జరిగే విధంగా కృషి చేస్తానని స్పందన కార్యక్రమంలో వార్డు ప్రజలకు తెలియజేశారు.

## పేద ఆడబిడ్డల కుటుంబాలకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా

**వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ**

**చిట్వేలి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త**



పేద ఆడపిల్ల కుటుంబాలకు బాసటగా వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫాలు నిలుస్తాయని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ పేర్కొన్నారు. సిఎం జగన్ మరో హామిని అక్టోబరు 1 నుంచి ఈ పథకాన్ని అమలు చేయనున్నారని, ఈ పథకంలో భాగంగా ఎస్‌సి ఎస్‌టిలకు లక్ష రూపాయలు, ఎస్‌సి ఎస్‌టి కులాంతర వివాహాలకు 1.20 లక్షలు, బిసిలకు 50 వేలు, బిసీలలో కులాంతర వివాహాలకు 75 వేలు, మైనార్టీలకు లక్ష రూపాయలు, వికలాంగులకు 1.50 లక్షలు, భవన నిర్మాణ కార్మికులకు 40 వేలు వర్తిస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో జగన్ ప్రభుత్వం ప్రపంచ గుర్తింపు పొందిందన్నారు. మాట తప్పని మడమ తిప్పని నేతగా ప్రజలు ఆరాధ్య నాయకుడిగా జగన్ పేరొందారన్నారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు ఎన్నో ఉన్నా ఇచ్చిన హామీల్లో ఇప్పటికి 98.44 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు అనుసరించేలా జగన్ పాలన సాగుతోందన్నారు. అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలను ఇంటికే పంపిస్తున్న ఘనత జగన్‌దేనన్నారు. సంక్షేమ పథకాల రారాజుగా సిఎం జగన్ వెలుగొందుతున్నారని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ తెలిపారు.

## ద్రవ జీవామృతం ద్వారా పొలంలో వానపాముల వృద్ధి

**బ్రహ్మంగారి మఠం, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :**



ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా ద్రవ జీవామృతం తయారు చేసుకొని పొలంలో ఉపయోగించడం వలన భూమిలో సూక్ష్మ స్థూల పోషకాలు పెరిగి భూమిలో వానపాముల శాతం వృద్ధి చెంది భూమి సారవంతంగా తయారవుతుందని మండల పిఆర్‌పి కరిముల్లా ఖాద్రి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చౌదరివారిపల్లె క్లస్టర్ దిరసవంచ పంచాయతీ కమ్మవారిపల్లె గ్రామంలో సరస్వతీ మహిళా సంఘంలోని విజయలక్ష్మీ అనే సభ్యురాలుకు ఉన్న ఎకరా చీనీ తోటకు 200 లీటర్ల ద్రవ జీవామృతంను సామూహికంగా తయారు చేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ పెట్టుబడితో ఏడాది పాటు నిరంతరం ఆదాయం వచ్చే మార్గాలు తెలియజేశారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఇ-క్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలని వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండిస్తున్న రైతులతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం విఏఏ వంశీ కృష్ణ, వైసిఆర్‌పి గోపాలమ్మ, పోతులూరయ్య, శాంత కుమారి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో చెత్త తొలగింపు కార్యక్రమాలు

**పులివెందుల రూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**



పులివెందులలోని నాల్గో వార్డు పరిధిలో రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను, పేరుకుపోయిన చెత్తను వార్డు కౌన్సిలరు పార్నపల్లె కిషోర్ తన సొంత నిధులతో తొలగించారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి ఖచ్చితంగా పిచ్చిమొక్కల చెత్త తొలగింపు కార్యక్రమాన్ని ఈయన తన సొంత నిధులతో చేపట్టడంతో పాటు వార్డు అభివృద్ధికి చేస్తున్న పనులపై ప్రజలు ఆయనను ప్రశంసించారు. ఈ సందర్భంగా కౌన్సిలరు కిషోర్ మాట్లాడుతూ వార్డు పరిధిలో ఎటువంటి సమస్య అయినా తన దృష్టికి తెస్తే మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు హరికుమార్, విష్ణు, వార్డు సచివాలయ ఇంజినీరింగ్ సిబ్బంది తేజశ్విని పాల్గొన్నారు.

**వార్త ప్రభావం**

## తాళ్లపాక భూకబ్జాపై కలెక్టర్ విచారణకు ఆదేశం

**'డ్రోన్' సర్వే చేసి నివేదిక పంపాలని తహశిల్దారుకు ఆదేశం**

**అక్రమ ఇసుక డంప్ సీజ్ చేయాలని ఆదేశాలు**

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త**

రాజంపేట మండలం తాళ్లపాకలో సర్వేనంబరు 1046లో ఆక్రమణకు గురైన భూములపై జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ విచారణకు ఆదేశించారు. 'వార్త' దినపత్రికలో 'దర్జాగా కబ్జా' శీర్షికన వెలువడిన వార్త కథనంపై కలెక్టర్ స్పందించారు. రాజంపేట తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డితో ఫోన్లో మాట్లాడారు. వార్త దినపత్రికలో వచ్చిన కథనం గురించి ఆరా తీశారు. ఆక్రమణలకు సంబంధించి ఏమి చేశావని ప్రశ్నించారు. సర్వేయర్‌ను పంపినట్లు తహశిల్దారు కలెక్టర్‌కు వివరించినట్లు తెలిసింది. తాళ్లపాకలో భూ ఆక్రమణలపై 'డ్రోన్' సర్వే చేసి వెంటనే నివేదిక పంపాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది. తాళ్లపాకలో ప్రభుత్వ భూములను డ్రోన్ సర్వే ద్వారా గూగుల్ మ్యాపింగ్ చేయాలని ఆదేశించినట్లు సమాచారం. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా ఏమి చేస్తున్నారని ప్రశ్నించినట్లు తెలియవచ్చింది. ఇదిలా ఉండగా తాళ్లపాకలోని సర్వేనంబరు 1046లో వందలాది ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది. అంత పరిమాణంలో ఇసుక నిల్వలు లేవని కలెక్టర్‌కు తహశిల్దారు చెప్పగా స్పందించి మీరు వెళ్లారా అని ప్రశ్నించినట్లు తెలిసింది. పెద్దఎత్తున ఇసుక నిల్వలు ఉన్నట్లు ఫొటోలు వచ్చాయని కలెక్టర్ మండిపడినట్లు తెలుస్తోంది. తహశిల్దారు ఈ భూ ఆక్రమణపై నివేదిక ఏం పంపుతారో వేచి చూడాల్సి ఉంది.

## స్పందన సమస్యలను పరిష్కరించండి

**– మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి**

**రామాపురం, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, స్పందనలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ సత్యానందంతో స్పందన కార్యక్రమం గురించి మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పరిష్కారం కోసం స్పందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అధికారులు పరిష్కరించాలన్నారు.సమావేశంలో ఈవోపిఆర్డీ ఉషారాణి సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆర్ల సుబ్బయ్య, సత్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సత్కారం

**సంబేపల్లి, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:**



గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి అవార్డు పొందిన ఉపాధ్యాయులను సోమవారం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సత్కరించారు. స్వచ్ఛ విద్యాలయ రాష్ట్రస్థాయి పురస్కారం పొందిన ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఏలూరి రెడ్డెయ్యరెడ్డిలను దుశ్శాలువతో, పూలమాలలతో ఘనంగా సనా న్మనించారు. విధుల పట్ల, పాఠశాల అభివృద్ధి పట్ల వారు చూపే చొరవ, సేవలను కొనియాడారు.కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నానిపై తక్షణమే పోలీసు కేసు నమోదు చేయాలి

**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:**



మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లపై అసభ్యకరమైన పదజాలంతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న కొడాలి నానిపై పోలీసు సుమోటగా కేసు నమోదు చేయాలని పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీ సర్పంచ్, టిడిపి వాణ్యి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనమల సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి కొనాడి నాని ఇటీవల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కుటుంబంపైన, వారి కుటుంబంలోని మహిళలపైన అసభ్య పదజాలంతో దూషించడం, ప్రసార మాధ్యమాలలో తనకు ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడడం జరిగిందన్నారు. అలాగే చంద్రబాబు, లోకేష్‌లపై కూడా వారు ఇష్టం వచ్చినట్లు అసభ్యంగా మాటా్లడారని ఒక బాధ్యతాయుతమైన తెలుగుదేశం పార్టీ వారిపై ఇష్టానుసారం తప్పుడు మాటలు మాట్లాడితే వారిపై ఎలాంటి కేసు లేదన్నారు. నానా దుర్భాషలాడినటువంటి కొడాని నానిపై తక్షణమే పోలీసు కేసు నమోదు చేఇ అరెస్ట్ చేయవలసిందిగా యనమల సుధాకర్ డిమాండ్ చేశారు.

## మిట్స్‌లో ప్యాకల్టి డెవలెప్‌మెంటు ప్రోగ్రామ్

**కురబలకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



మదనపల్లెకు సమీపాన అంగళ్ళు వద్ద ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్యాకల్టి డెవెలప్‌మెంటు ప్రోగ్రామ్, ఇన్‌స్ట క్షనల్ డిజైన్ అండ్ డిలవరి సిస్టింపై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎలా క్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ ప్రొపసర్ రీసోర్స్ పర్సన్‌గా డాక్టర్ జి.కులాంతాయివేర్, సెంటర్ ఫర్ ఇంటర్‌నేషనల్ అఫైర్స్ డాక్టర్ కెఎస్.గిరిధరన్ లు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మొదట కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ నేషనల్ ఇన్‌స్ట్యూట్ఆఫన టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసర్స్ చెన్నై వారితో కలసి అధ్యాపకులకు ఈ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నా మని తెలిపారు. అధ్యాపకులు ఈ ప్రోగ్రామ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 5రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో క్రిటికల్ అన్ లైజెడ్ ప్రొవైడ్స్, వసూల్డ్ ఇన్‌సైట్స్ టీచింగ్ లర్నింగ్ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**పుల్లంపేట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త**



పుల్లంపేట మండలం రామసముద్రం పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన చంద్రశేఖర్‌ను పివిజిపల్లె కాంప్లెక్సులో సోమవారం తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనందుకుగాను పివిజిపల్లె కాంప్లెక్సు సెక్రటరి హరినాథ్ కమిటి ఛైర్మన్ సంపూర్ణ, అంగన్వాడి టీచర్ స్వర్ణలత, ఆ పాఠశాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కలిసి ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానించారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ మా పాఠశాల పరిధిలోని ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనందుకుగాను చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయనను సత్కరించుకొన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చాకిబండ, దిగువ గొట్టి వీడు గ్రామాలలో పర్యటించిన టిడిపి నాయకుడు మండిపల్లి

**చిన్నమండెం, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:**



మండలంలోని చాకిబండ గ్రామంలోని అంబాబత్తిన వాండ్లపల్లె, కుమ్మర పల్లె, దిగువగొట్టివీడు గ్రామంలోని కొత్త జంగంపల్లెలో సోమవారం రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. కుమ్మరపల్లెలో అనారోగ్యంతో బాధపడుతున్న వెంకట్రామిరెడ్డి, వెంకటాద్రి, బల్లేరెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలోని రోడ్లు, తాగునీటి పలు సమస్యలు గురించి గ్రామస్తులు రాంప్రసాద్‌రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి శూన్యమని, ప్రతి గ్రామంలో ఇలాంటి సమస్యలే ఉన్నాయని, రాబోయే కాలంలో టిడిపిని గెలిపించుకొని చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసుకుంటే సమస్యలన్ని తీరుతాయని దీని కోసం గ్రామంలోని యువకులు, టిడిపి కార్యకర్తలు ఒక్కతాటిపైకొచ్చి టిడిపి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే తాను అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, కాలేపల్లి ఆనందరెడ్డి, రాజేంద్ర, జనార్ధన్‌రెడ్డి, వెంకటరమణ, కృష్ణారెడ్డి, టిడిపి కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జ్ఞానాంభికా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు బంగారు పతకాలు

**విద్యార్థినిలను అభినందించిన కరస్పాండెంట్ గురుప్రసాద్**

**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మదనపల్లెకు చెందిన శ్రీజ్ఞానాంభికా డిగ్రీ కళాశాలలోని విద్యార్థినిలకు 2 స్వర్ణ పతకాలు, 5 వెండి, ఒకటి క్యాంష్యం పతకాలు కైవసం చేసుకొన్నారు. ఈ పతకాలు సాదించన వారందరూ నేషనల్ క్రీడల్లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థినులను కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్, అద్యాపకులు అభినందించారు.

## పుత్తావి ప్రజలను మభ్యపెట్టే పనులు

**– ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి**

**కమలాపురం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**



చెరువులకు నీళ్లు నింపిన ఘనత వైసీపీదేనని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మార్కెట్ యార్డులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెదేపా నాయకులు మూడు సంవత్సరాల తరువాత లేచి అప్పుడు లేచినట్లు కమలాపురం చదిపిరాళ్ల చెరువులకు నీల్లు నింపలేదని అనడం అదే విధంగా చెరువులకు నీళ్లు మల్లింపు చేయడమనే ఓ ప్రజాహిత కార్యక్రమంలో చెరువులకు నీళ్ల మల్లించడం అభినందిస్తున్నామన్నారు. అయితే ఆ పనులు ఎప్పుడు చేయాలో ఎపఉ్పడు చేయకూడదో పుత్తాకు తెలియదన్నారు. పుత్తా కేవలం ప్రజలను మభ్య పెట్టడానికి ఇలాంటి పనులు చేస్తున్నాడని ఎమ్మెల్యే విమర్శించారు. గత నెల రోజుల క్రితమే ఒకమారు ఇరిగేషన్ అధికారులు చెరువులకు నీల్లు మల్లించారన్నారు. అదేవిధంగా 5, 6 రోజుల క్రితం 25వేల క్యూసెక్కుల నీరు పెన్నానదిలోకి వదులుతున్నారని తెలిసి ఎస్సీకి ఫోన్ ద్వారా కమలాపురం చెరువుకు నీరు మల్లించి నింపాలని చెపనపడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం చెరువుకు నీల్లు నింపుతున్న ఘనత వైసీపీదే అన్నారు. పనులపై కమీషన్లు తీసుకోవడం అనేది తెదేపా పాలనలో జరిగింది కానీ వైసీపీ పాలనలో ఏనాడు జరగలేదన్నారు. అదే విధంగా గతంలో కాంగ్రెస్, తెదేపా అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారని పుత్తాను ప్రశ్నించారు. కమీషన్లు ఎవరూ తీసుకున్నారో ప్రజలందరికీ తెలుసన్నారు.నీరు చెట్టుపనులలో తెదేపా కమీషన్లు తీసుకొన్నారని విమర్శించారు.కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో డిగ్రీ కళాశాల ఏర్పాటు

**వేంపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**



వేంపల్లెలోని వైఎస్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తాత్కాలికంగా తలిశెట్టి శేషమ్మ బాలికల ఉన్నత పాఠశాలకు తరలించినట్లు కళాశాల ప్రిన్సిపల్ యోగాంజనేయులు తెలిపారు. రూ.20కోట్ల వ్యయంతో డిగ్రీ కళాశాలకు సంబంధించి నూతన తరగతి గదులను నిర్మిస్తున్నందున తాత్కాలికంగా ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. పాత భవనంలోని టేబుళ్లు, కుర్చీలు, కంప్యూటర్లు, ఇతర సామాగ్రిని తరలించేందుకు వేంపల్లె నేతలు చేసిన సహకారం మరువలేనిదని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రారంభం నుంచి నూతన భవనాలకు నిధులు మంజూరు చేయించే వరకు పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు.

## పిల్లల సంరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

**రాయచోటి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



పిల్లల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి బి.ఆర్ సుభాష్ యాదవ్ కోరారు. రాయచోటి పట్టణం కస్తూరి బాయ్ బాలికల పాఠశాల నందు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలల హక్కులు జువెనైల్ జస్టిస్ యాక్ట్ ఫోక్సో యాక్ట్ బాల్య వివాహ నిరోధక చట్టాల పైన విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సమాజంలో ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటున్న పిల్లల ఉన్నారని వారికి గ్రామస్థాయి నుంచి ఒక రచన వలయాన్ని ఏర్పాటు చేయాలని సుభాష్ యాదవ్ కోరారు. ప్రస్తుత సమాజంలో లైంగిక వేధింపులకు గురవుతున్నటువంటి పిల్లలు బాల్య వివాహాలు బాల కార్మికులు బిక్షాటన చేస్తున్నటువంటి పిల్లలు మానసిక సమస్యలతో బాధపడుతూ ఉన్నటువంటి పిల్లలు సమాజంలో ఉన్నారని, ఇలాంటి పిల్లల రక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది జి సునీత ప్రొటెక్షన్ ఆఫీసర్ బి నాగేశ్వర్ వర్కర్ వినోద్ కుమార్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఆర్ శశికళ,విద్యార్థినులు పాల్గొన్నారు.

## సినీనటుడు కృష్ణమరాజు అంతిమయాత్రలో కోడూరు వాసులు

**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త**



సినీనటుడు రెబల్‌స్టార్ కృష్ణమరాజు ఆకస్మికంగా మృతిచెందిన విషయం విధితమే. ఈనేపథ్యంలో రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన గడ్డం చెంగల్‌రాజు కృష్ణమరాజు నివాసం వద్ద ఆయన భౌతికకాయానికి నివాళులర్పించినట్లు ఆయన తెలిపారు. సోమవారం ఆయన భౌతికకాయానికి తనతోపాటు సోమువీర్రాజు, బిజెపికి చెందిన విష్ణువర్దన్‌రెడ్డి, రైల్వేకోడూరు క్షత్రియ సంఘానికి చెందిన ప్రముఖులు కృష్ణమరాజు అంతిమయాత్రలో పాల్గొన్నట్లు వారు పేర్కొన్నారు.